RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,227 | పేజీలు -12 | శనివారం - 12 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## కాంగ్రెస్‌లో భారీ మార్పులు.. రంగంలోకి రాహుల్ గాంధీ

### 2029 లక్ష్యంగా కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులు



ఢిల్లీ,: 2029 లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత మార్పులకు అగ్ర నాయకత్వం శ్రీకారం చుట్టింది. ఏఐసీసీ జాతీయ కార్యదర్శుల నియామకాల కోసం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ప్రియాంకా గాంధీ వాద్రాతో కలిసి ఆయన ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో సోమవారం నుంచి ఈ ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.

## బ్రిక్స్ కూటమితో భారత్‌కు లాభమేంటి?.. కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు.. చిదంబరానికి శశి థరూర్ కౌంటర్!



ఢిల్లీ,: భారత్ ఆతిథ్యంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం కానున్న తరుణంలో ఈ కూటమి వల్ల దేశానికి కలిగే ప్రయోజనాలపై కాంగ్రెస్ పార్టీలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. బ్రిక్స్ వల్ల భారత్‌కు చేకూరిన స్పష్టమైన ప్రయోజనాలు ఏమిటని పార్టీ సీనియర్ నేత పి. చిదంబరం ప్రశ్నించగా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాత్రం ఈ కూటమి ప్రాధాన్యతను గట్టిగా సమర్థించారు. ఇది గ్లోబల్ సౌత్ దేశాలకు ఒక ముఖ్యమైన వేదిక అని, భారత్ దౌత్య శక్తికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో మాట్లాడిన శశి థరూర్.. ఈ కూటమి ప్రాముఖ్యతను వివరించారు. 11 దేశాల ఈ సమూహం ప్రపంచ జనాభాలో,

## మూసీ ప్రక్షాళనపై కొత్త ట్విస్ట్.. రేవంత్ సర్కార్‌కు ఎన్జీటీ నోటీసులు!



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన, అభివృద్ధి ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన సవాల్ ఎదురైంది. మూసీ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్.. తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళన పేరుతో చేపడుతున్న పనులకు పర్యావరణ నిబంధనలు,



## మా జుట్టు పట్టుకుని లాగారు: ఢిల్లీలో ఎన్‌హెచ్ఆర్సీకి సబితాఇంద్రారెడ్డి ఫిర్యాదు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో తమపై జరిగిన దాడి జరిగిందని, అవమానకరకరమైన ప్రవర్తన ఎదురైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ జాతీయమానవహక్కుల కమిషన్‌ను (ఎన్‌హెచ్ఆర్‌సీ) ఆశ్రయించింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలోని మహిళా ఎమ్మెల్యేలబృందం శుక్రవారం ఢిల్లీలో ఎన్‌హెచ్ఆర్‌సీ సభ్యురాలు విజయభారతిని కలిసి ఫిర్యాదును అందజేసింది.

## రేవంత్ సీఎం అవడం.. వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

- ★ వీరప్పన్ మంత్రి అయితే ఎలా ఉంటుందో, రేవంత్ సీఎం కావడం అలాగే ఉందన్న కేటీఆర్
- ★ సీఎం కాకముందు ఆర్టీఐతో బ్లాక్‌మెయిల్ చేసి బతికారని ఆరోపణ
- ★ హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై సీఎం కన్ను పడిందన్న మాజీ మంత్రి
- ★ భూదందాల వల్లే రేవంత్ రాజీనామా చేయాల్సి వస్తుందని జోస్యం
- ★ రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న కేటీఆర్



హైదరాబాద్, : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో, భూ దందాలు చేసే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కూడా అలాగే ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర.. మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు: రేవంత్ రెడ్డి

- ▶▶ శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి
- ▶▶ ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు
- ▶▶ బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస



హైదరాబాద్, : శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను

## బ్రిక్స్ సదస్సు సందర్భంగా పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ


### పుతిన్‌కు ప్రధాని మోదీ ప్రత్యేక కానుక.. ఏమిటీ 'తిరుక్కురళ్' ప్రాధాన్యత?


రష్యా అధ్యక్షుడికి 'తిరుక్కురళ్' రష్యన్ అనువాదం బహూకరణ

తమిళ ప్రాచీన సాహిత్య గ్రంథం తిరుక్కురళ్

మానవతా విలువలు, నైతికతపై తిరువళ్లువర్ చేసిన రచన


ఢిల్లీ,: బ్రిక్స్ సదస్సు-2026 నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ,






## ఓటర్ల జాబితా సవరణ: సమంత, విజయ్ దేవరకొండ, వీవీఎస్ లక్ష్మణ్ సహా ప్రముఖులకు నోటీసులు

## బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం.. ఢిల్లీకి వచ్చే దేశాధినేతల పూర్తి జాబితా ఇదే!




- ❖ ఢిల్లీ వేదికగా నేటి నుంచి బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- ❖ హాజరు కానున్న రష్యా, చైనా అధ్యక్షులు సహా పలువురు అగ్రనేతలు
- ❖ ప్రధాని మోదీతో వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేకంగా భేటీ
- ❖ ఆహార, ఇంధన భద్రత, సరఫరా వ్యవస్థలపై ప్రధానంగా చర్చ
- ❖ అగ్రనేతల రాకతో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి - కలెక్టర్లకు మంత్రి లోకేశ్ ఆదేశం..



అమరావతి: పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## పాలనలో స్పీడ్ పెరగాల్సిందే.. ఫైళ్ల జాప్యంపై సీఎం చంద్రబాబు సీరియస్

- ➤ దస్త్రాల పరిష్కారంలో జాప్యంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- ➤ నెలరోజుల్లో ప్రభుత్వ ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ఆదేశం
- ➤ సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు సూచన
- ➤ క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజా సమస్యలు తెలుసుకోవాలని దిశానిర్దేశం



అమరావతి,: ప్రభుత్వ దస్త్రాల పరిష్కారంలో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, పాలనలో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు అధికారులను గట్టిగా హెచ్చరించారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు ఫైళ్లను వీలైనంత వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పరిపాలనపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సకాలంలో దస్త్రాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్న కొందరు అధికారుల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోపు ఫైళ్లు క్లియర్ చేసిన వారిని అభినందిస్తూనే, గంటల వ్యవధిలోనే పూర్తి చేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సమావేశానికి కొందరు ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి నుంచి వివరణ తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. పరిపాలనలో జవాబుదారీతనం ముఖ్యమని, ఐఏఎస్ అధికారుల పనితీరుపై 360 డిగ్రీల నివేదికను అందరి అభిప్రాయాలతో రూపొందిస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించాలని, అప్పుడే పనితీరును మెరుగుపరుచుకోగలమని సూచించారు.

నెల రోజుల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే..

ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం.. రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు



- ❖ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మిల
- ❖ కమిటీలో రుద్రరాజు, పల్లంరాజు, కృపారాణి, తులసిరెడ్డి తదితర నేతలు
- ❖ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రచించాలని దిశానిర్దేశం

అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు: సవిత



మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత

బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి

అర్హులైన నేతన్నలందరికీ పింఛన్లు ఇస్తామని హామీ

అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత,

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## కాంగ్రెస్‌లో భారీ మార్పులు.. రంగంలోకి రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో సోమవారం నుంచి ఈ ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి. దాదాపు 120 మంది నేతలను ఇందుకు ఎంపిక చేశారు. గ్రూపులుగా విభజించి ఒకేసారి 10 మందిని రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ చేస్తున్నారు. అభ్యర్థుల ప్రొఫైల్, గతంలో చేసిన పనులు, రాజకీయ దృక్పథంపై రాహుల్ ప్రశ్నలు అడుగుతుండగా, ప్రియాంకా గాంధీ మరిన్ని వివరాలు రాబడుతున్నారు. ఈ నియామకాల్లో యువతకు, 'సంగఠన్ సృజన్' కార్యక్రమంలో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత జాతీయ కార్యదర్శుల్లో 60 శాతానికి పైగా మార్పులు తప్పవని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు, పార్టీలో మరిన్ని కీలక మార్పులు జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. త్వరలో ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి, దానికి ప్రియాంకా గాంధీని చైర్‌పర్సన్‌గా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అలాగే, వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పదవీ విరమణ చేయవచ్చని, ఆయన స్థానంలో కేసీ వేణుగోపాల్‌ను నియమించవచ్చని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే, అక్టోబర్ చివరి నాటికి జిల్లా అధ్యక్షుల నియామకాలు పూర్తి చేస్తామని కేసీ వేణుగోపాల్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ మార్పుల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మార్పుపైనా చర్చ జరుగుతోంది. ప్రస్తుత ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నారని, దీంతో ఆమె స్థానంలో కొత్తవారిని నియమించవచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. అయితే, ప్రస్తుతం ఆమె తన బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో పార్టీ సమన్వయం, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి అంశాలపై దృష్టి సారించారు. మొత్తంగా ఈ మార్పుల ద్వారా 2029 నాటికి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా అధిష్ఠానం అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## బ్రిక్స్ కూటమితో భారత్‌కు లాభమేంటి?..
## కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు.. చిదంబరానికి శశి థరూర్ కౌంటర్!

మొదటి పేజి తరువాయి

బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో మాట్లాడిన శశి థరూర్.. ఈ కూటమి ప్రాముఖ్యతను వివరించారు. 11 దేశాల ఈ సమూహం ప్రపంచ జనాభాలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన వాటాను కలిగి ఉందని పేర్కొన్నారు. "గ్లోబల్ సౌత్‌లో 100కు పైగా దేశాలు ఉన్నాయి. కానీ ఇక్కడ గ్లోబల్ సౌత్‌కు చెందిన 11 కీలక దేశాలు ఉన్నాయి. ఇవి ఆ దేశాల విభిన్న అభిప్రాయాలకు సమష్టిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి" అని థరూర్ తెలిపారు. ఈ కూటమి ప్రపంచ జనాభాలో మెజారిటీ వాటాను, గ్లోబల్ జీడీపీలో 41 శాతం వాటాను కలిగి ఉందని, కాబట్టి ప్రపంచ దేశాలు దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అన్నారు. సభ్య దేశాల అధినేతలు, పరిశీలకులు ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా ప్రపంచంలోని కీలక దేశాలను ఒకే వేదికపైకి తీసుకురాగల భారత్ సామర్థ్యం ప్రదర్శితమవుతుందని థరూర్ చెప్పారు. ఇది దేశానికి గర్వకారణమని, ప్రపంచ వేదికపై భారత్‌కు ఉన్న 'దౌత్యపరమైన సమావేశ శక్తి'కి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. 'ఎన్డీటీవీ' కథనం ప్రకారం.. బ్రిక్స్ కూటమిలో భాగస్వామ్యం వల్ల భారత్‌కు లభించిన ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలేమిటని చిదంబరం సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నేటి నుంచి రెండు రోజుల పాటు 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు భారత్‌లో జరగనుంది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు కొత్తగా చేరిన ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ సహా మొత్తం 11 అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి. "స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే థీమ్‌తో 2026 సంవత్సరానికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సదస్సు ద్వారా బ్రిక్స్ సభ్య, భాగస్వామ్య దేశాలలో మౌలిక సదుపాయాలు, ఇంధనం, డిజిటల్ రంగాల్లోని ప్రాజెక్టులకు నేరుగా నిధులు సమకూర్చే వేదికను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## మూసీ ప్రక్షాళనపై కొత్త ట్విస్ట్..
## రేవంత్ సర్కార్‌కు ఎన్జీటీ నోటీసులు!

మొదటి పేజి తరువాయి

మూసీ ప్రక్షాళన పేరుతో చేపడుతున్న పనులకు పర్యావరణ నిబంధనలు, అనుమతుల విషయంలో లోపాలున్నాయని అప్పీల్‌దారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ వారు ఎన్జీటీని ఆశ్రయించారు. దీంతో ఈ వ్యవహారం మరోసారి న్యాయస్థానం ముందుకు వచ్చింది. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్లు ఉంటే.. కేవలం 20 కిలోమీటర్ల మేర మాత్రమే స్టడీ చేశారు. అలాగే ఈ రీజియన్‌లోనే మృగవాణి నేషనల్ పార్క్ ఉంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ సమీపంలో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న నిర్ణయంతో పాటు వాణిజ్య సముదాయాల ఏర్పాటుపైనా రిటైర్డ్ ఇంజినీర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి నోటీసులు

అప్పీల్‌ను పరిశీలించిన చెన్నై ఎన్జీటీ బెంచ్.. ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం తన వాదనలను, సంబంధిత వివరాలను ట్రిబ్యునల్ ముందు ఉంచాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే.. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ ఎన్జీటీలో న్యాయపరమైన వివాదం కొనసాగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును సవాల్ చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌ను ఎన్జీటీ కొట్టివేసింది. దీంతో ప్రాజెక్టుకు అప్పట్లో ఊరట లభించింది.

వచ్చే నెల 16న విచారణ

తాజాగా రిటైర్డ్ ఇంజినీర్లు దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణను ఎన్జీటీ వచ్చే నెల 16కు వాయిదా వేసింది. దీంతో ఆ రోజు జరిగే విచారణలో పర్యావరణ అనుమతులపై అప్పీల్‌దారులు లేవనెత్తిన అభ్యంతరాలు, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే వివరణలు కీలకం కానున్నాయి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా నది ప్రక్షాళనతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి, మురుగునీటి సమస్య పరిష్కారం వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. అయితే ప్రాజెక్టు పర్యావరణ ప్రభావం, అనుమతుల ప్రక్రియపై మొదటి నుంచీ వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఎన్జీటీలో దాఖలైన అప్పీల్‌తో ఈ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## మా జుట్టు పట్టుకుని లాగారు
## - ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఆర్సీకి సబితాఇంద్రారెడ్డి ఫిర్యాదు

మొదటి పేజి తరువాయి

శుక్రవారం ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయభారతిని కలిసి ఫిర్యాదును అందజేసింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద పోలీసులు తమ పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. "మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ పోలీసులు అరాచకం సృష్టించారు. ఇదంతా ఒక పథకం ప్రకారం, కుట్రలో భాగంగానే జరిగింది" అని ఆమె పేర్కొన్నారు. తమను రక్షించేందుకు ప్రయత్నించిన తోటి ఎమ్మెల్యేలను సైతం పోలీసులు తోసివేసి కిందపడేసి తొక్కారని, ఈ ఘటనలో జగదీశ్‌రెడ్డికి రక్తపోటు పెరిగిందని, పలువురు ప్రజాప్రతినిధులకు గాయాలయ్యాయని వివరించారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతోనే జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. అసెంబ్లీలోకి వెళ్లకుండా తమను అడ్డుకునే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తమ ఫిర్యాదులో కోరారు.

## రేవంత్ సీఎం అవడం..
## వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

మొదటి పేజి తరువాయి



భూ దందాలు చేసే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కూడా అలాగే ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం కాకముందు రేవంత్ రెడ్డి ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ముఠాను ఏర్పాటు చేసి, వారి కనుసన్నల్లో 22ఏ భూ దందా నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చే ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉందని, హిల్ట్ పాలసీ, మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ పేర్లతో వేల ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీని రద్దు చేసి భూదందాలకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో ఫాక్స్‌కాన్ వచ్చిన కొంగరకలాన్ భూములపై రేవంత్ కన్ను పడిందని, అక్కడ రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో వేలిముద్ర లేకుండా ఇంచు భూమి కూడా మార్చలేరని, కానీ ఇప్పుడు భూభారతితో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు. భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని అన్నారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భూదోపిడీ జరుగుతోందని, ఈ వ్యవహారాలతో రేవంత్ రెడ్డి త్వరలోనే రాజీనామా చేయాల్సి వస్తుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం.. ఢిల్లీకి వచ్చే దేశాధినేతల పూర్తి జాబితా ఇదే!

ఢిల్లీ,: బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సుకు భారత రాజధాని ఢిల్లీ సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో (శని, ఆదివారాలు) జరగనున్న ఈ కీలక సమావేశాల కోసం ప్రపంచ దేశాల అగ్రనేతలు, ప్రతినిధులు ఇప్పటికే భారత్‌కు చేరుకుంటున్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సహా పలువురు ప్రపంచ స్థాయి నేతలు హాజరవుతుండటంతో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

భారత్‌కు విచ్చేయుచున్న అతిథులు వీరే..

ఈ సదస్సు కోసం చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరాతో పాటు కొత్తగా చేరిన ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాల అధినేతలు, ప్రతినిధులు ఢిల్లీకి చేరుకున్నారు. వీరితో పాటు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెరెస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్డీబీ) అధిపతులు కూడా ఈ సమావేశాల్లో పాలుపంచుకోనున్నారు. అగ్రనేతలకు ఆతిథ్యం ఇస్తున్న హోటళ్లు వారి కోసం ఆహారం, భద్రత, ఇతర సేవల




విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ చర్చల ద్వారా ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు సమష్టి పరిష్కారాలు కనుగొనాలని బ్రిక్స్ కూటమి లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రపంచ సవాళ్లే ప్రధాన అజెండా

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం (ముఖ్యంగా హార్ముజ్ జలసంధి దిగ్బంధనం), అమెరికా వాణిజ్య విధానాల వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ఈ సదస్సు జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆహార భద్రత, ఇంధన రంగంలో సహకారం, ఆరోగ్యం, విపత్తుల నివారణ, కీలక వస్తువుల సరఫరా వ్యవస్థలలో సమష్టిగా స్థితిస్థాపకతను పెంపొందించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. సంక్లిష్టంగా మారిన ప్రస్తుత ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో బ్రిక్స్ కూటమిని ఒక కీలక శక్తిగా నిలబెట్టాలని భారత్ భావిస్తోంది.

మోదీతో పుతిన్ ద్వైపాక్షిక చర్చలు

ఈ సదస్సులో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేకంగా ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. పుతిన్ మూడు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రే ఢిల్లీకి చేరుకున్నారు. ఈ భేటీలో రక్షణ, ఇంధనం, సాంకేతికత, ఫార్మాస్యూటికల్స్, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాల బలోపేతం వంటి పలు కీలక అంశాలపై వీరు చర్చించనున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను మరింత విస్తరించే మార్గాలపై దృష్టి సారించనున్నారు.

## ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర..
## మహిళా అధికారుల ముందు
## అభ్యంతరకరంగా వ్యవహరించారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే, ఓటర్ల జాబితాలో మాత్రం కేవలం 88 కోట్లే చూపిస్తున్నారని, అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు. ఎమ్మెల్యేగా మళ్లీ గెలవాలనుకునే ప్రతీ ఒక్కరూ తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కు పరిరక్షణను అత్యంత తీవ్రంగా పరిగణించాలని నిర్దేశించారు. శాసనసభ చర్చల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, హాజరు శాతాన్ని కాపాడుకుంటూ స్థానిక సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

## బ్రిక్స్ సదస్సు సందర్భంగా
## పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ

ఢిల్లీ,: బ్రిక్స్ సదస్సు-2026 నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పుతిన్‌కు ఒక విశిష్టమైన సాంస్కృతిక కానుకను అందజేశారు. ప్రాచీన తమిళ సాహిత్య గ్రంథమైన 'తిరుక్కురళ్' రష్యన్ అనువాద ప్రతిని ఆయనకు బహూకరించారు. సమావేశం సందర్భంగా ఇరువురు నేతలు ఎంతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్నారు. ఈ భేటీలో పలు అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై వారు కూలంకషంగా చర్చించినట్లు సమాచారం.

ఏమిటీ తిరుక్కురళ్?

ప్రధాని మోదీ బహూకరించిన 'తిరుక్కురళ్' తమిళ సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్య, గౌరవం పొందిన గ్రంథాల్లో ఒకటి. దీనిని సుప్రసిద్ధ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ రచించారు. ఇందులో నీతి, నైతికత, ప్రేమ, సంపద, పాలన, మానవ ప్రవర్తన వంటి అనేక అంశాలపై 1,330 పద్యాలు ఉన్నాయి. ఈ గ్రంథం అర్థవంతమైన, నైతిక జీవితాన్ని ఎలా గడపాలో తెలియజేసే మార్గదర్శిగా ప్రసిద్ధి చెందింది. ఇందులోని అంశాలు సార్వత్రికమైనవి కావడంతో, భాష, సంస్కృతి, దేశాల సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందింది. ఇప్పటికే అనేక ప్రపంచ భాషల్లోకి అనువదించబడిన ఈ గ్రంథం రష్యన్ అనువాదాన్ని పుతిన్‌కు అందించడం ద్వారా, విశ్వమానవ విలువలను చాటిచెప్పే భారతీయ సాహిత్య వారసత్వాన్ని నరేంద్ర మోదీ ఆయనకు పరిచయం చేసినట్టయింది.

## ఓటర్ల జాబితా సవరణ: సమంత, విజయ్ దేవరకొండ,
## వీవీఎస్ లక్ష్మణ్ సహా ప్రముఖులకు నోటీసులు

హైదరాబాద్, : కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు సినీ, క్రీడా రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వీరిలో హీరోయిన్ సమంత, హీరో విజయ్ దేవరకొండ, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలోని వివరాల పరిశీలన నిమిత్తమే ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ జాబితాలో నటుడు మహేశ్ బాబు, ఆయన భార్య నమ్రత, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నటుడు వెంకటేశ్, ఆయన కుమార్తెలు, నటుడు ఆనంద్ దేవరకొండలతో పాటు క్రీడాకారులు సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నట్లు సమాచారం. ఫార్మా దిగ్గజం మురళీ కృష్ణ ప్రసాద్ దివి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల పేర్లు లేదా వారి తల్లిదండ్రుల పేర్లలో వ్యత్యాసాలు ఉండటం, పాత రికార్డులతో ప్రస్తుత వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో ఈ నోటీసులు పంపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్దిష్టమైన కారణం ఏదీ పేర్కొనలేదని కూడా వార్తలు వస్తున్నాయి. నోటీసులు అందుకున్న వారు నేరుగా హాజరై తమ వివరాలను సరిచూసుకోవచ్చని లేదా అవసరమైన పత్రాలను సమర్పించి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో తమ తరఫున ప్రతినిధులను పంపేందుకు కూడా అవకాశం కల్పించారు. అయితే, నోటీసు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు రద్దయినట్లు కాదని, ఇది కేవలం ధ్రువీకరణ ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా సాగుతోంది. కర్ణాటకలోనూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, జెరోధా వ్యవస్థాపకులు నితిన్, నిఖిల్ కామత్‌లకు కూడా ఇటువంటి నోటీసులే అందాయి. ఇదే క్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న సీఎన్ఆర్ రావుకు కూడా నోటీసు జారీ అయిందన్న వార్తలను ఎన్నికల సంఘం ఖండించింది.

## పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి
## - కలెక్టర్లకు మంత్రి లోకేశ్ ఆదేశం..

మొదటి పేజి తరువాయి



విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల భవనాలు పటిష్టంగా ఉండటంతోపాటు, నూతన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను వివిధ పరిశ్రమలతో అనుసంధానిస్తూ, వాటికి అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు 'నైపుణ్యం' వెబ్ పోర్టల్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలతోపాటు అవసరమైన స్కిల్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, యువత మధ్య సమన్వయం పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు, ఏపీలో అక్షరాస్యత పెంపుతోపాటు డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీపైనా విద్యాశాఖ దృష్టి సారించిందని లోకేశ్ తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వీయ రక్షణ చర్యలపైనా పాఠశాలల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. కరిక్యులమ్ మార్పుపై ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థుల్లో భవిష్యత్ నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానంలో అవసరమైన మార్పులు చేపడుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

## నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం
## బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు: సవిత

మొదటి పేజి తరువాయి

ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్‌కు ప్రత్యామ్నాయంగా సంబంధిత మాస్టర్ వీవర్ (సొసైటీ/యజమాని) ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాల పత్రాన్ని అందిస్తే సరిపోతుందని మంత్రి స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ల సేకరణలో అర్హులైన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ సులభతర నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందోనని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం..
## రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

## పాలనలో స్పీడ్ పెరగాల్సిందే..
## ఫైళ్ల జాప్యంపై సీఎం చంద్రబాబు సీరియస్

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. నెల రోజుల్లో అన్ని శాఖల దస్త్రాలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మార్చాలని స్పష్టం చేశారు. ఈ గడువు తర్వాత భౌతిక (మాన్యువల్) ఫైళ్ల నిర్వహణను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ, మంత్రులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. "జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో అధికారులు తరచుగా గ్రామాలకు వెళ్తే చాలా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయి. ఇకపై ఈ పర్యటనల వివరాలను కూడా సమర్పించాలి" అని అన్నారు. సమస్యలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడాలని ఆకాంక్షించారు. పనితీరు సరిగా లేని వారిని పక్కనపెట్టి, సమర్థంగా పనిచేసే వారిని గుర్తించి ప్రోత్సహించాలని స్పష్టం చేశారు.

గ్రామ, వార్డు సిబ్బందికి జాబ్ చార్ట్

స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో సిబ్బందిపై పనిభారాన్ని హేతుబద్ధీకరించాలని (రేషనలైజ్ చేయాలని) అధికారులను ఆదేశించారు. ఒకే ఉద్యోగిపై ఎక్కువ భారం మోపకుండా, అందరికీ సమంగా బాధ్యతలు అప్పగించేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బందికి విధులను స్పష్టం చేస్తూ ఒక జాబ్ చార్ట్ సిద్ధం చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయానికి ఒక ఎలక్ట్రిక్ సైకిల్ అందించాలని కూడా సూచించారు.

## గల్వాన్ తర్వాత మారుతున్న సీన్..
## మోదీతో జిన్‌పింగ్ భేటీకి ముందు చైనా కీలక ప్రకటన



ఢిల్లీ,: ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీకి ముందు బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనా మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చైనా స్పష్టం చేసింది. ఇరు దేశాలు మంచి పొరుగుదేశాలుగా, స్నేహపూర్వకంగా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. భారత్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, జిన్‌పింగ్ సమావేశం కానున్నారు. 2019 తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తర్వాత సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2024 అక్టోబర్‌లో భారత్, చైనా సరిహద్దుల్లో గస్తీకి సంబంధించి కీలక ఒప్పందానికి వచ్చాయి. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ క్రమంగా మెరుగుపడుతున్నాయి. గత ఏడాది ఆగస్టులో ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఆ తర్వాత ఉన్నతస్థాయి సంప్రదింపులు మరింత పెరిగాయి. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఇరు దేశాల నేతల మార్గదర్శకత్వంలో వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో సంబంధాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పరస్పరం సంప్రదింపులు పెంచడం, సహకారాన్ని బలోపేతం చేయడం, విభేదాలను సరిగా నిర్వహించడం తమ లక్ష్యాలని తెలిపారు. మోదీ, జిన్‌పింగ్ వరుసగా మూడో ఏడాది సమావేశం కానున్నారు. గతంలో 2025 ఆగస్టులో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విమాన సర్వీసులు, వీసాలు, ఉన్నతస్థాయి సంబంధాలు కూడా క్రమంగా పునరుద్ధరించుకుంటున్నాయి. బ్రిక్స్ సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు అన్ని సభ్య దేశాలతో కలిసి పనిచేస్తామని చైనా తెలిపింది. అంతర్జాతీయ పరిస్థితులు, బ్రిక్స్ భవిష్యత్ అభివృద్ధి, పరస్పర సహకారంపై జిన్‌పింగ్ ఇతర దేశాల నేతలతో చర్చించనున్నారు. బ్రిక్స్‌ను 2009లో ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాల వేదికగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ సహా మరిన్ని దేశాలు ఉన్నాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# యూరాలజీ సంబంధించిన సమస్యలను అవసరమైన పరీక్షలు నిర్వహించి రోబోటిక్ విధానంలో చికిత్స.

**యశోద హాస్పిటల్ సోమాజిగూడ డాక్టర్ మధుసూదన్ రెడ్డి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.** : యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూరాలజీ, ఆండ్రాలజీ మరియు రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కిడ్నీ మరియు యూరినరీ స్టోన్స్, ప్రోస్టేట్ సమస్యలు, మూత్ర మార్గ ఇన్ఫెక్షన్లు, మూత్రం ఆగిపోవడం వంటి సాధారణ సమస్యల నుంచి క్లిష్టమైన యూరాలజీ సంబంధించిన సమస్యలను అవసరమైన పరీక్షలను నిర్వహించి రోబోటిక్ విధానంలో చికిత్సను అందజేస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ నిరంతరం అవసరమైన పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు

# నిరసన స్థలాన్ని శుద్ధి చేయడమా.. ఇది సరికాదు!

**ప్రజాస్వామ్య నిరసనను అవమానించేలా చర్యలు ఉండకూడదు: గుడిపూడి తిరుమల రావు**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ : ఎర్రవల్లిలో ఇటీవల జరిగిన నిరసన కార్యక్రమం అనంతరం ఆ ప్రదేశంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనపై కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు స్పందించారు. నిరసన జరిగిన ప్రదేశంలో పసుపు నీళ్లు చల్లడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు, ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను శాంతియుతంగా వ్యక్తం చేయడం సహజమన్నారు. నిరసన కార్యక్రమాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, వాటిని ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిరసన అనంతరం పసుపు నీళ్లు చల్లిన ఘటనను వివిధ వర్గాలు వివిధ రకాలుగా భావించే అవకాశం ఉందని, ఇటువంటి చర్యలు స్థానికంగా చర్చకు దారితీసే అవకాశం ఉందన్నారు. రాజకీయపరమైన అంశాలకు రాజకీయపరంగానే సమాధానం ఇవ్వడం సముచితమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కుతో పాటు, ఇతరుల అభిప్రాయాలను గౌరవించే బాధ్యత కూడా ఉంటుందని గుడిపూడి తిరుమల రావు పేర్కొన్నారు. ఎర్రవల్లి ఘటనపై సంబంధిత వర్గాలు సంయమనంతో వ్యవహరించి, పరస్పర చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# మసీదులు.. కబురస్థాన్లకు నిధుల పోరాటం!

**రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు హనీఫ్ వినతి**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ : వైరా నియోజకవర్గ పరిధిలోని ముస్లిం, మైనార్టీల మసీదులు, కబురస్థాన్లకు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు సుమారు రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని సింగరేణి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు హనీఫ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వైరా, కొనిజర్ల, సింగరేణి మండలాలతో పాటు వైరా మున్సిపాలిటీ, ఏన్కూర్ ప్రాంతాల్లోని మసీదులు, కబురస్థాన్లకు ప్రహరీ గోడలు లేకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హనీఫ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మైనార్టీ వర్గాల ఆధ్యాత్మిక ప్రదేశాలు, కబురస్థానాలకు రక్షణ కల్పించేలా ప్రహరీ గోడల నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించినట్లు హనీఫ్ తెలిపారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై నియోజకవర్గ పరిధిలోని ముస్లిం, మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ రహదారి--65పై ఆహార పరిరక్షణ అధికారుల తనిఖీలు .

**పలు హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో ప్రత్యేక తనిఖీలు..**

**55 కిలోల నాణ్యత లేని ఆహారం ధ్వంసం .**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ సైడ్ :** ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా కమిషనర్, టీజీ సేఫ్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి--65 వెంబడి పలు హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్లు, కేఫ్‌లలో ప్రత్యేక ఆహార పరిరక్షణ తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పర్యవేక్షణలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివ శంకర్ రెడ్డి తనిఖీలు చేపట్టారు. ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, ముడి--వండిన పదార్థాల విభజన, వంటగది పరిశుభ్రత, ఉష్ణోగ్రత నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, పెస్ట్ కంట్రోల్, ఆహార నిర్వహణ సిబ్బంది వైద్య రికార్డులను పరిశీలించారు. చిట్యాల పట్టణంలోని బ్లూ ఫాక్స్ మినర్వా కేఫ్‌లో తనిఖీల సందర్భంగా ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేయకపోవడం, ముడి--వండిన పదార్థాలను సరిగా వేరు చేయకపోవడం, తగిన ఉష్ణోగ్రత నియంత్రణ లేకపోవడం, గడువు ముగిసిన/వినియోగ తేదీ దాటిన ఆహార పదార్థాలను నిల్వ చేయడం, వంటగదిలో పరిశుభ్రత లోపించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించకపోవడం, పెస్ట్ కంట్రోల్, సిబ్బంది వైద్య రికార్డులను సరిగా నిర్వహించకపోవడం, ఆహార పదార్థాలను నేలపై నేరుగా ఉంచడం వంటి లోపాలు గుర్తించారు. గ్రేవీలు, మాంసం, అల్లం, మాంసం ఉత్పత్తులు, మంచూరియా తదితర 55 కిలోల నాణ్యత లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. సంస్థకు మెరుగుదల నోటీసు జారీ చేసి, 6 నమూనాలను విశ్లేషణ కోసం సేకరించారు. జాతీయ రహదారి--65 వెంబడి ప్రజలకు ఆహారాన్ని అందించే హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్లు, కేఫ్‌లలో ఆహార పరిరక్షణ ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో, నిర్ణీత ఉష్ణోగ్రతల్లో, సరైన విధానంలో నిల్వ చేయాలని, గడువు ముగిసిన లేదా నాణ్యత కోల్పోయిన ఆహార పదార్థాలను వినియోగించరాదని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీలు ఇలాగే కొనసాగుతాయని, వ్యాపారులు బాధ్యతాయుతంగా , ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించాల్సిందిగా, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి హెచ్చరించడం జరిగింది.

# సూధనపల్లి పాఠశాలలో ఉచిత యూనిఫామ్ పంపిణీ ...



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 కురవి** : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూధనపల్లి లో ఉచిత యూనిఫాం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు )అయిన శ్రీ చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూదనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫామ్స్ వస్తాయి... అలాగే ఈ సంవత్సరం కూడా మొదటి విడతగా ఉచిత యూనిఫామ్ లు సూధనపల్లి పాఠశాలకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కె. సారంగం, ఏ .ప్రగతి,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎలమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గూడాల్లో జాగేయ్ మాతరి పండుగ

**ప్రకృతితో మమేకమైన ఆదివాసీ జీవన విధానం -- తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయం**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11**

ఆదివాసీ సమాజ జీవన విధానం ప్రకృతితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంటుంది. అడవి, కొండలు, వాగులు, చెట్లు, పంటలు, వనమూలికలు, జంతువులు, పక్షులు---ఇవన్నీ ఆదివాసీ జీవితంలో ఒక భాగమే. ప్రకృతిని కేవలం జీవనాధారంగా కాకుండా తమ తల్లి, తమ రక్షకురాలుగా భావిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే అనేక పండుగలు, ఆచారాలను ఆదివాసీలు తరతరాలుగా కొనసాగిస్తున్నారు. అలాంటి విశిష్టమైన ప్రకృతి ఆధారిత సంప్రదాయాల్లో "జాగేయ్ మాతరి" పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఆదివాసీ గూడాల్లో పంటల పండుగ అనంతరం జరుపుకునే ఈ ఆచారం గ్రామ సమాజాన్ని ఒక్కటిగా కలిపే సామూహిక పండుగగా నిలుస్తోంది.

పొలాల పండుగ అనంతరం జాగేయ్ మాతరి

పొలాల పండుగను నిర్వహించిన రోజంతా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. కుటుంబ సభ్యులంతా కలిసి సంప్రదాయ వంటకాలను తయారు చేసుకుని ఆనందంగా భోజనం చేస్తారు. పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, ప్రకృతి తమను కాపాడాలని కోరుకుంటూ ప్రత్యేకమైన ప్రకృతి సంబంధిత పూజలు నిర్వహిస్తారు. ఆ రోజు రాత్రి గ్రామ పటేల్ ఇంటి వద్ద గ్రామస్తులు ఒకచోట చేరి భజనలు, పాటలు, సంప్రదాయ గీతాలు నిర్వహిస్తూ జాగారం చేస్తారు. రాత్రంతా తమ పూర్వీకుల సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు, గ్రామ జీవనం, ప్రకృతితో తమ అనుబంధం వంటి విషయాలను చర్చించుకుంటూ గడుపుతారు. ఇది కేవలం రాత్రంతా జాగారం చేసే కార్యక్రమం కాదు. ఒక తరం నుంచి మరో తరానికి సంస్కృతి, జ్ఞానం, జీవన విధానం బదిలీ అయ్యే సాంస్కృతిక వేదిక. ఉదయాన్నే జాగేయ్ మాతరి నినాదాలతో ప్రయాణంతెల్లవారుజామునే ప్రతి ఇంటిలో దీపం వెలిగించి, నవధాన్యాలు, గారెలు, రొట్టెలు, అన్నం, సద్ది వంటి సంప్రదాయ ఆహార పదార్థాలను నైవేద్యంగా సిద్ధం చేసుకుంటారు. అదేవిధంగా నెల రోజుల పాటు అడవిలో నుంచి సేకరించి సిద్ధం చేసుకున్న లివెదురు గుర్రాలు (కోహడం)లను తీసుకుని గ్రామస్తులంతా ఒకచోట చేరుతారు. "జాగేయ్ మాతరి" అంటూ నినాదాలు చేస్తూ గ్రామం నుంచి ఊరి పొలిమేర వైపు సామూహికంగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపు వెనుక ఒక



ప్రత్యేకమైన విశ్వాసం ఉంటుంది. గ్రామంలోకి వ్యాధులు, కీటకాలు, దోమలు, కీడు, అనారోగ్యం, చెడు ప్రభావాలు రాకుండా ఉండాలని, ఇప్పటికే ఉన్న అనారోగ్యాలు మరియు కీడు గ్రామ సరిహద్దులు దాటి బయటకు వెళ్లిపోవాలని ప్రార్థిస్తారు. ఊరి పొలిమేర వద్ద ప్రత్యేక పూజలుగ్రామ శివారులో, ఊరి పొలిమేర వద్ద ఉన్న ఇప్ప చెట్టు వంటి పవిత్రమైన చెట్ల కింద వెదురు గుర్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి కుటుంబం తీసుకొచ్చిన నైవేద్యాన్ని ఒకచోట చేర్చి, అందరూ కలిసి పంచుకుంటారు. అనంతరం గ్రామస్తులంతా కలిసికట్టుగా భోజనం చేస్తారు. ఇక్కడ కనిపించే ముఖ్యమైన అంశం సామూహికత. ఎవరి ఇల్లు, ఎవరి కుటుంబం అనే భేదాలు లేకుండా అందరూ కలిసి నైవేద్యాన్ని పంచుకోవడం, కలిసి భోజనం చేయడం ద్వారా గ్రామ సమాజంలో ఐక్యతను బలపరుస్తారు. వనమూలికలు -- ఆదివాసీ సంప్రదాయ వైద్య జ్ఞానంజాగేయ్ మాతరి ఆచారంలో మరో ముఖ్యమైన అంశం అడవిలో లభించే వనమూలికలు. ఆదివాసీ సమాజానికి అడవి ఒక సహజ ఔషధ భాండాగారం. తరతరాలుగా తమ పెద్దల నుంచి నేర్చుకున్న వనమూలికల జ్ఞానాన్ని వారు ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. చిన్నచిన్న అనారోగ్యాలు, శారీరక సమస్యలు వచ్చినప్పుడు అడవిలో లభించే కొన్ని వనమూలికలను సంప్రదాయ పద్ధతుల్లో ఉపయోగించడం ఆదివాసీ జీవన విధానంలో భాగంగా ఉంది. జాగేయ్ మాతరి సందర్భంగా కూడా అడవిలో లభించే వనమూలికలను సేకరించి ఇంటికి తీసుకువెళ్లే సంప్రదాయం కనిపిస్తుంది. ఇది ఆదివాసీ సమాజానికి అడవి కేవలం జీవనోపాధి కాదు---ఆహారం, ఆరోగ్యం, సంస్కృతి, ఆధ్యాత్మికతకు ఆధారం అనే విషయాన్ని తెలియజేస్తుంది. ప్రకృతి పట్ల గౌరవంఆదివాసీ పండుగల్లో ప్రకృతిని జయించాలనే భావన కంటే, ప్రకృతితో కలిసి జీవించాలనే భావన ప్రధానంగా కనిపిస్తుంది. చెట్లు, వనమూలికలు, పంటలు, అడవి సంపద, నీరు, నేల---ప్రతి అంశానికి ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. పంటల పండుగలో పంటకు కృతజ్ఞతలు తెలపడం, జాగేయ్ మాతరిలో గ్రామం ఆరోగ్యంగా ఉండాలని ప్రకృతిని ప్రార్థించడం, వనమూలికలను ఔషధంగా ఉపయోగించడం. కుటుంబం నుంచి గ్రామం వరకు పండుగ వాతావరణంజాగేయ్ మాతరి రోజున ప్రతి ఆదివాసీ గూడెంలో ప్రత్యేకమైన పండుగ వాతావరణం కనిపిస్తుంది. కుటుంబ సభ్యులంతా కలిసి రుచికరమైన సంప్రదాయ వంటకాలను తయారు చేసుకుంటారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలను కూడా సిద్ధం చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తారు. పూజలు, సంప్రదాయ పాటలు, నృత్యాలు, సామూహిక భోజనాలు గ్రామమంతటా ఉత్సాహాన్ని నింపుతాయి. పండుగ అనేది ఒక్క కుటుంబానికి సంబంధించినది కాదు. మొత్తం గ్రామమే ఒక కుటుంబంగా మారే సందర్భం. తరతరాలకు అందుతున్న వారసత్వ సంపదనేటి ఆధునిక కాలంలో జీవన విధానాలు వేగంగా మారుతున్నప్పటికీ, అనేక ఆదివాసీ గూడాల్లో జాగేయ్ మాతరి వంటి సంప్రదాయాలు ఇంకా కొనసాగుతుండటం విశేషం. ఈ పండుగ ద్వారా పిల్లలు, యువత తమ పెద్దల నుంచి పాటలు, ఆచారాలు, పూజా విధానాలు, వనమూలికల పరిజ్ఞానం, సంప్రదాయ ఆహార పద్ధతులు, సామూహిక జీవన విలువలు నేర్చుకుంటారు. అందుకే జాగేయ్ మాతరి ఒక పండుగ మాత్రమే కాదు; అది ఆదివాసీ సమాజం యొక్క చరిత్ర, ప్రకృతి జ్ఞానం, సామాజిక ఐక్యత, ఆధ్యాత్మిక విశ్వాసం, జీవన విధానం కలగలిసిన సజీవ వారసత్వం. ఆదివాసీ గూడాల్లో జరుపుకునే జాగేయ్ మాతరి పండుగ మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది---"ప్రకృతిని గౌరవిస్తేనే మన జీవనం సురక్షితం. గ్రామం ఒక్కటిగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది. పూర్వీకుల జ్ఞానాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలకు మన సంస్కృతి అందుతుంది."అడవిని తల్లిగా, భూమిని జీవనాధారంగా, పంటను సంపదగా, సమాజాన్ని కుటుంబంగా భావిస్తూ ఆదివాసీలు తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ సంప్రదాయం తెలంగాణ ఆదివాసీ సంస్కృతికి ఒక అమూల్యమైన సజీవ వారసత్వ సంపద. ఈ ఆచారాలు, పండుగలు, పాటలు, వనమూలికల జ్ఞానం, సంప్రదాయ కళలు భవిష్యత్ తరాలకు కూడా అందేలా వాటిని నమోదు చేసి, పరిరక్షించి, గౌరవించడం మనందరి బాధ్యత. ఇదే విషయాన్ని కావాలంటే "మార్లవాయి ఆదివాసీ గూడంలో జాగేయ్ మాతరి పండుగ" పేరుతో స్థానిక చరిత్ర,

# అటవీ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** విధి నిర్వహణలో అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సేవలు, త్యాగాలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం ఇల్లందు క్రాస్‌రోడ్స్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అమరవీరుల సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుడు చలమల శ్రీనివాసరావు విగ్రహానికి కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అటవీ సంపదను కాపాడే క్రమంలో ఎంతోమంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి సేవలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది అటవీ సంపద సంరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ, భద్రతా పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సౌకర్యాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న నేరాల స్వభావానికి అనుగుణంగా అటవీ నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక పరికరాలు, లైటింగ్, కమ్యూనికేషన్ సౌకర్యాలతో పాటు సిబ్బందికి నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ సిబ్బంది కుటుంబ సభ్యుల త్యాగాలను కూడా సమాజం గుర్తుంచుకోవాలని కలెక్టర్ అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో అటవీ సంపదను పరిరక్షించేందుకు అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతాన్ని కలిగి ఉందని, ఇక్కడి కోయలు,



కొండరెడ్లు తదితర గిరిజన సమాజాలకు అడవులతో ఎంతోకాలంగా సన్నిహిత సంబంధం ఉందని తెలిపారు. అటవీ సంపద పరిరక్షణతో పాటు గిరిజనుల హక్కులను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. అటవీ శాఖ, గిరిజన సమాజాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణ, అటవీ హక్కులపై అధికారులు, అటవీ సిబ్బంది, గిరిజన సమాజాల భాగస్వామ్యంతో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అడవులను, పర్యావరణాన్ని కాపాడటంతో పాటు అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ సమతుల్యతతో ముందుకు సాగాలని అన్నారు. అటవీ అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో అటవీ సంపదను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, సమాజం అండగా నిలవాలని, వారి త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి సిధార్థ్ విక్రమ్ సింగ్, అటవీ శాఖ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఇతర అటవీ శాఖ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష.. రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**గుడిపూడి తిరుమల రావు డిమాండ్.. అభివృద్ధి పథంలో వైరా నియోజకవర్గం**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ : ప్రజలతో మమేకమై, పేదలు, గిరిజనులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు రాబోయే తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని గేట్ కారేపల్లి కాంగ్రెస్ నాయకులు, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమల రావు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాందాస్ నాయక్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని తిరుమల రావు తెలిపారు. రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, విద్యుత్ సదుపాయాలు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు వంటి ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రభుత్వం దృష్టి సారించేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని, పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు, కొత్త అభివృద్ధి పనులు తీసుకురావడంలో ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని అన్నారు. ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్న నాయకుడిగా రాందాస్ నాయక్‌కు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉందని తిరుమల రావు పేర్కొన్నారు. రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి లభిస్తే వైరా నియోజకవర్గానికి మరింత ప్రాధాన్యం లభించి, అభివృద్ధి పనులు వేగవంతమయ్యే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల సింగరేణి మండల ప్రజల ఆకాంక్షను, వైరా నియోజకవర్గ ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని రాబోయే మంత్రివర్గ విస్తరణలో మాలోత్ రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని గుడిపూడి తిరుమల రావు మనస్ఫూర్తిగా కోరారు.

# అటవీ అమరవీరుల స్తూపానికి నివాళులర్పించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్





సత్తుపల్లి, సెప్టెంబర్ 11: లోకల్ గైడ్:అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు అటవీ అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అటవీ అమరవీరుల జ్ఞాపకార్థం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అడవుల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రహనా కమల్ పాషా, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల మణిపూసలు"

(1)
"సత్సాంగత్య బలము
ఉత్తమ జన్మ ఫలము
శివ నామ స్మరణంబే!
పునర్జన్మ రహితము"!
లిలిలి

(2)
"మానవ సంబందాలె
మేలిమైన ముత్యాలె
జారి కింద పడిపోతే!
వంగి తీసు కోవాలె"!
లిలిలి

(3)
"మాట నేర్పిన అమ్మకు
నడక నేర్పిన నాన్నకు
జేజేలు పలుక వలెను
తోడు నిలిచిన భార్యకు"!
లిలిలి

(4)
"దెబ్బ తగిలితె ఓర్చుకో
తప్పు జరిగితె నేర్చుకో
జాగ్రత్తగ మసలు కుంటు
మాట తీరు మార్చుకో"!
లిలిలి

(5)
"మమకారం తోడు నిచ్చు
అహం మనకు కీడు తెచ్చు
ధర్మ బుద్ధి, క్రమశిక్షణ
గలవారినె జనులు మెచ్చు"
లిలిలి

(6)
"విద్య వలన వినయము
తత్ఫలితమె యోగము
ధర్మార్థము కలగలిసి
బ్రతుకు వెలుగు దీపము"!
లిలిలి

(7)
"దివ్య శక్తి సూర్యునిలో
ఆత్మ శక్తి మనసులలో
దైవత్వమె గోచరించు
ఆధ్యాత్మిక చింతనలో"!
లిలిలి

(8)
"పిల్లి శాప నార్థాలకు
ఉట్లేమో! తెగి పడుటకు
పొంత నసలె లేనె లేదు
నిజమైన జీవితాలకు"!
లిలిలి

లిలిలిలిలిలిలిలి

దయానందం కోట్ల ??
రిటైర్డ్ టీచర్, షాద్ నగర్
99484 33922



# అభివృద్ధిని అడ్డుకునేందుకే కేటీఆర్ కుట్రలు
# డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**పెట్టుబడిదారులను బెదిరించడం సరికాదు**



**కడ్తాల్, సెప్టెంబర్ 11( లోకల్ గైడ్) :** ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో దక్షిణ తెలంగాణ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దీన్ని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, దీనివల్ల ఈ ప్రాంత యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాంటి పెట్టుబడులను అడ్డుకునేలా కేటీఆర్ బెదిరింపు ధోరణితో వ్యవహరించడం అభివృద్ధికి విఘాతం కలిగించడమేనని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ను తిరస్కరించినా ఆ పార్టీ నేతల అహంకార ధోరణిలో మార్పు రాలేదని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ భవిష్యత్తులో ఉండదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఈ ప్రాంత ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్షిణ తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని, ప్రపంచస్థాయి మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో కాలుష్యకారక, విషపూరిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణం, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫ్యూచర్ సిటీ వంటి ఆధునిక అభివృద్ధి ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, సేవా రంగాలు విస్తరించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న కేటీఆర్ ఆశలు పగటి కలలేనని ఎద్దేవా చేశారు. రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో కాలుష్య పరిశ్రమల విషయంలో బీఆర్ఎస్ నాయకులు స్వార్థ ప్రయోజనాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రగతికి ఆటంకంగా మారుతున్న బీఆర్ఎస్ రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సపావత్ మురళి సేవా కార్యక్రమాలు

**దేవరకొండ బాలుర గురుకుల పాఠశాలకు కుర్చీల స్పాన్సర్‌షిప్**



**ఎల్ బి నగర్ సెప్టెంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: ఫౌండర్ అండ్ సీఈవో సపావత్ మురళి దేవరకొండ: విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తూ, వారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో టెహ్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ అండ్ మిగ్రేషన్ కన్సల్టెన్సీ ఫౌండర్ అండ్ సీఈవో సపావత్ మురళి సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా దేవరకొండ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ బాలుర గురుకుల పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన కుర్చీలను స్పాన్సర్ చేశారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సరైన సౌకర్యాలు కల్పించడం కూడా ఎంతో ముఖ్యమని భావించిన సపావత్ మురళి.. గురుకుల పాఠశాలకు ఫర్నిచర్‌ను అందించి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లను శాలువాలతో సత్కరించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను సపావత్మురళిఅభినందించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి వారి విద్య, భవిష్యత్తు లక్ష్యాలు, ఉన్నత విద్యపై ఆసక్తి తదితర అంశాలను తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలిఈ సందర్భంగా సపావత్ మురళి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన దిశలో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్నిపెంచేందుకుఅవకాశంఉంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాల్లో మా సంస్థ తరపున నిరంతరం మా వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తాం. విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి విద్యార్థి తన కలను లక్ష్యంగా మార్చుకుని, దాన్ని సాధించే వరకు పట్టుదలతో ముందుకు సాగాలి" అని సపావత్ మురళి అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడంలోనూ టెహ్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ అండ్ ఇమిగ్రేషన్ కన్సల్టెన్సీ కీలకంగా వ్యవహరిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు యూనివర్సిటీ ఎంపిక, అడ్మిషన్ ప్రక్రియ, వీసా మార్గదర్శకత్వం, ఎడ్యుకేషనల్ లోన్ సహాయం తదితర అంశాల్లో అవసరమైన మార్గనిర్దేశం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు విద్యా రంగంలో మార్గదర్శకత్వం అందించడంతో పాటు, విద్యా సంస్థలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ద్వారా సామాజిక బాధ్యతను కూడా సంస్థ కొనసాగిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకత్వం.. సమాజ అభివృద్ధికి మా వంతు సహకారం" అనే లక్ష్యంతో సపావత్ మురళి నేతృత్వంలోని టెహ్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ అండ్ ఇమిగ్రేషన్ కన్సల్టెన్సీ ముందుకు సాగుతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేవరకొండ గురుకుల పాఠశాలకు కుర్చీలను స్పాన్సర్ చేయడం విద్యార్థుల పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలన: తహశీల్దార్ పి. కరుణాకర్ రెడ్డి...



**తల్లాడ: లోకల్ గైడ్:** మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను శుక్రవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ పి. కరుణాకర్ రెడ్డి గ్రామ సందర్శన చేసి, పోలింగ్ కేంద్రం పరిధిలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షలో స్థానిక బీఎల్ఓ (దీూా) మాధవి పాల్గొని, గ్రామంలో నమోదైన కొత్త ఓటర్ల వివరాలు, తొలగింపులు మరియు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి సంబంధించిన నివేదికలను తహశీల్దార్‌కు సమర్పించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని బీఎల్ఓకు తహశీల్దార్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణ చారి,గ్రామ రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణనాథుల పంపిణీ**

**పీవోపీ విగ్రహాలకు దూరంగా ఉండాలి: చైర్మన్ పత్యా నాయక్**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 11:** వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని రంగా రెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ చేతుల మీదుగా మట్టి గణనాథులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని, కాలుష్యాన్ని నివారించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల రసాయనాలు నీటిలో కలిసే అవకాశం ఉందన్నారు. దీంతో చెరువుల్లోని చిన్నచిన్న జీవరాశులు మృతి చెందడంతో పాటు నీటి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. కలుషిత నీటితో చేపలు తదితర జలచరాలపై ప్రభావం పడుతుందని, వాటిని వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల పర్యావరణహితంగా మట్టి విగ్రహాలతో వినాయక చవితి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గీత ఆచారి మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రజలు సహకరించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంతో పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, అనూష శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు కుమార్, ధోని, సురేష్, వెంకటేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు దశాబ్దాల విద్యా సేవకు దక్కిన గౌరవం

**శ్రీరామ్‌ను వరించిన నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం**

**విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విశేష సేవలకు గుర్తింపు**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 11:** విద్యా రంగంలో దాదాపు మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆమనగల్లు 'సెయింట్ జాన్స్ 'స్కూల్ కరస్పాండెంట్, సీనియర్ ఉపాధ్యాయుడు అభిమల్ల శ్రీరామ్‌కు నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. కడ్తాల మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవంలో శ్రీరామ్‌ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా జీవిత విలువల్లోనూ తీర్చిదిద్దేందుకు శ్రీరామ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మూడు దశాబ్దాల విద్యా సేవకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం ఆయన సేవలకు లభించిన సముచిత గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎంఈఓ పాండు మరియు డివిజన్ ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొని శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందిస్తూ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# "శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సమన్వయం - శాంతి భద్రతల పరిరక్షణ "

**- జిల్లా స్థాయి - శాంతి భద్రతల పరిరక్షణలో విశ్వహిందూ పరిషత్ సమన్వయం..**

**డిసిపి కి వినతిపత్రం..**

**సెప్టెంబర్ 14 శ్రీ గణేష విగ్రహ స్థాపన, 23 బుధవారం నిమజ్జనం..**

**నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం, శాంతిభద్రతలపై చర్చ..**




**జనగామ జిల్లా ,ప్రతినిధి సెప్టెంబర్ 11(లోకల్ గైడ్ ):-** పరస్పర సమన్వయం, సహకారంతో శ్రీ వినాయక నవరాత్రోత్సవాలు విజయవంతం చేద్దామని జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 14న శ్రీ గణేష విగ్రహ స్థాపన, 23 బుధవారం నిమజ్జనం జరుపుకోవాలని నవరాత్రోత్సవ తేదీలను ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక చైతన్యం తీసుకురావడానికి, కులవర్గజాతి భేదం లేని సామాజిక సమరసత సాధించడానికి నవరాత్రోత్సవాలు దోహదపడతాయని తెలిపారు. అందుకోసం పరిషత్ విస్తృతంగా కృషి చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా వినాయక మండప నిర్వాహకులకు పోలీస్ యంత్రాంగం మరియు ప్రభుత్వ అన్ని రకాలుగా సహకరించాలని, ఆంక్షలు అనుమతుల పేరిట ఇబ్బందులకు గురి చేయకూడదని కోరారు. పర్యావరణ పరిరక్షణ, నిమజ్జన ఏర్పాట్లు, శాంతి భద్రతలకై కృషి, నిమజ్జనం రోజున మద్యం దుకాణాల మూసివేత వంటి అనేక అంశాలపై చర్చించి వినతిపత్రాన్ని అందించారు. అందుకు డిసిపి రాజమహేంద్రనాయక్ సానుకూలంగా స్పందించారు, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నవరాత్రులు పూర్తిచేద్దామని విహెచ్పీ సమర్పించిన అంశాలపై దృష్టి సారిస్తామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో పరిషత్ ఉపాధ్యక్షుడు బచ్చుబాలనారాయణ, కోశాధికారి దిడిగం లక్ష్మణ్, భజరంగ్దల్ శాయితేజ భార్గవ, గుమ్మడవెల్లి ఉమేష్, లింగాల ఘనపూర్ అధ్యక్షుడు శివరామకృష్ణ, సేవా ప్రముఖ్ బత్తిని శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోడలిపై మామ గొడ్డలితో కిరాతక దాడి..


**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 11 :** జోగులాంబ గద్వాల,జిల్లా గట్టు,మండలం చాగదోణ గ్రామంలో తనను ప్రశ్నించిందన్న ఆగ్రహంతో సొంత కోడలిపై మామ గొడ్డలితో కిరాతకంగా దాడి చేసిన ఘటన గట్టు మండలం చాగదోణ గ్రామంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చాగదోణ గ్రామానికి చెందిన జాన్‌కు, కర్ణాటక రాష్ట్రంలోని ఎరిగేరకు చెందిన రీటాతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. అయితే, పెళ్లై ఐదేళ్లు దాటినా పిల్లలు కలగడం లేదనే నెపంతో మామ కొయ్య తిమ్మప్ప తరచూ కోడలు రీటాను వేధింపులకు గురిచేసేవాడు. పలుమార్లు చంపుతానని బెదిరించడంతో మనస్తాపానికి గురైన రీటా రెండేళ్ల క్రితం తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో నిర్వహించిన పంచాయతీ ద్వారా సర్దిచెప్పి రీటాను తిరిగి చాగదోణకు తీసుకువచ్చారు. ఇదిలా ఉండగా, ఇటీవల కొడుకు, కోడలిని ఇటుక బట్టీల పనికి పంపిస్తానని చెప్పి తిమ్మప్ప ?1,00,000 అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. ఆ డబ్బుతో పనికి వెళ్లకుండా, మద్యం తాగుతూ జల్సాలు చేస్తుండటంతో కోడలు రీటా ఆయనను ప్రశ్నించింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన తిమ్మప్ప, ఇంట్లో ఉన్న గొడ్డలితో రీటా తలపై బలంగా నరికాడు. ఈ దాడిలో రీటా తలకు తీవ్రమైన గాయమవ్వగా, గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను అయిజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రాథమిక చికిత్స అందించాక, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ౕ)కి తరలించారు. బాధితురాలి నుంచి సేకరించిన వాంగ్మూలం ఆధారంగా నిందితుడు కొయ్య తిమ్మప్పపై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ వెల్లడించారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**భద్రతా ప్రమాణాలు పాటించాలి.. నిమజ్జనం లో డీజేల కు అనుమతి లేదు**

**మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలి: ఏసీపీ జానకి రెడ్డి**








**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 11:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఎస్సై సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ జానకి రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్ల విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. డీజేల కు అనుమతి లేదుగణేష్ నిమజ్జన కార్యక్రమంలో డీజేల ను వినియోగించరాదని ఏసీపీ స్పష్టం చేశారు. డీజేల వల్ల కలిగే శబ్ద కాలుష్యం, ఆరోగ్యపరమైన ఇబ్బందులు, ఇతర నష్టాలను వివరించారు. నిమజ్జనం వరకు నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని కోరారు. అనుమతులపై అవగాహనగణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, అనుమతుల ప్రక్రియ, మండపాల నిర్వహణ, భద్రతా చర్యలు, విద్యుత్ భద్రత తదితర అంశాలపై సమావేశంలో అవగాహన కల్పించారు. నిబంధనల ప్రకారం మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పొందాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పద్య నాయక్, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ శంకర్ నాయక్, నీటిపారుదల ప్రతాప్, మహేశ్వరం ట్రాఫిక్ సీఐ, వైద్య ఆరోగ్య శాఖ తిరుపతిరెడ్డి, శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఆదిలాబాద్ జిల్లాలో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న 60 రోజుల ప్రత్యేక ఉచిత శిక్షణకు దరఖాస్తుల గడువును ఈ నెల 13వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక శిక్షణలో మొత్తం 200 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 100 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు, 100 మంది ఎస్ఐ అభ్యర్థులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆదిలాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల ఎంపికను నిర్దేశిత రిజర్వేషన్ ప్రకారం చేపట్టనున్నట్లు తెలిపారు. - బీసీలు -- 25 శాతం - ఎస్సీలు -- 25 శాతం - ఎస్టీలు -- 25 శాతం - ఈబీసీ/ఈడబ్ల్యూఎస్/అనాథలు -- 25 శాతం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ.3 లక్షల లోపు వార్షిక ఆదాయానికి సంబంధించిన ఇన్‌కమ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, పోలీస్ ఉద్యోగానికి దరఖాస్తు చేసినట్లు తెలిపే పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు పోలీస్ రిక్రూట్‌మెంట్ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉండాలని స్పష్టం చేశారు. - దరఖాస్తుల చివరి తేదీ: సెప్టెంబర్ 13, 2026 - మెరిట్ జాబితా: సెప్టెంబర్ 16, 2026- సర్టిఫికెట్ల పరిశీలన: సెప్టెంబర్ 17 నుంచి 18 వరకు - శిక్షణ ప్రారంభం: సెప్టెంబర్ 19, 2026 60 రోజుల శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడంతో పాటు, ప్రతిరోజూ నిపుణులైన అధ్యాపకులతో నాలుగు తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రతి వారం పూర్తి స్థాయి పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు ఆదిలాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాలకు: ఫోన్: 08732-221280, 9949684959, 9494149416 బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో వారి సేవలు స్ఫూర్తిదాయకం**






**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** అటవీ, వన్యప్రాణుల సంరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ డివిజన్ ఎఫ్‌డీఓ ప్రతమేష్ కేశవ్ తిజారే అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆదిలాబాద్‌లోని మావల పార్కులో ఉన్న అటవీ అమరవీరుల స్తూపం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఎఫ్‌డీఓ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెండు అటవీ డివిజన్లకు చెందిన రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, ఫీల్డ్, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి రేంజ్ పరిధిలోని దస్నాపూర్ బీట్‌లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన ఎఫ్‌బీఓ గౌస్ మొయినుద్దీన్, ఇచ్చోడ రేంజ్‌లో విధి నిర్వహణలో ఉండగా ముల్తానీలో దారుణ హత్యకు గురైన మాంత్యా నాయక్ త్యాగాలను ప్రత్యేకంగా స్మరించుకున్నారు. అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని ఎఫ్‌డీఓ పేర్కొన్నారు. అమరవీరుల ధైర్యం, అంకితభావం, విధి నిర్వహణ పట్ల నిబద్ధత ప్రస్తుత అటవీ సిబ్బందికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

## చిట్యాల బీసీ బాలుర జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.10 కోట్ల మంజూరు

**జీ ఓఆర్ టీ నెంబర్ 93 ద్వారా పరిపాలన అనుమతులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..**

**రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞత లు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 11:** వనపర్తి మండల చిట్యాల బీసీ గురుకుల కళాశాల కు నూతన భవన నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం రూ:10 కోట్లు మంజూరు చేసిందని శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వనపర్తి మండలం చిట్యాలలోని ఎంజేపీటీబీసీ డబ్యూ ఆర్ బాలుర జూనియర్ కళాశాల భవనాన్ని అన్ని హంగులతో నిర్మించుటకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో విద్యాలయల మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ. 10 కోట్లకు బీసీ సంక్షేమ శాఖ 16 జులై 2026 న పరిపాలనా అనుమతులు లభించాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న బాలుర పాఠశాల ప్రాంగణం స్థలంలో నే భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిర్మాణ పనులను టీ జీ ఈ డబ్యూ ఐడీసీ ద్వారా చేపట్టేందుకు ఈ నెల 5 న ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. మెరుగైన విద్యా, వాతావరణం కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంత బీసీ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను మరింత సౌకర్యవంతంగా అభ్యసించేందుకు, ఉన్నత విద్య వైపు ముందుకు సాగేందుకు ఈ భవనం ఉపయోగపడనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీ ఎం రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో పాటు జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,ఎంపీ డాక్టర్ మల్లు రవి కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సోమనాథ క్షేత్రంలో శాంతి సమత్వ దినోత్సవ వేడుకలు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: చౌటుప్పల్ (లోకల్ గైడ్): సెప్టెంబర్ 11 :** శ్రీ సోమనాథ క్షేత్రంలో శాంతి సమత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శాంతి యుగస్థాపకులు శ్రీ సోమనాథ మహర్షి ఆదేశానుసారం ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతులమీదుగా శివలింగానికి క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. మహర్షి చిత్రపటంతో ఆయన భక్తులు నిర్వహించిన నగర సంకీర్తనలు పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని, రమేష్ గౌడ్లు పాల్గొన్నారు. మహర్షులవారికి అఖండ దీపారాధన చేశారు. క్షేత్ర కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ చేతుల మీదుగా ప్రణవ, శాంతి పతాకాలను ఆవిష్కరించారు. సామూహిక ధ్యానం చేశారు. వేదమూర్తులచే మృత్యుంజయ యాగం, అక్షర లక్ష్య యాగం శాస్త్రవేత్తంగా జరిపారు. శ్రీ సోమనాథ మహర్షి భక్తులు శిష్యులు సామూహికంగా శతక పారాయణం చేశారు. ఈ ఉత్సవాల్లో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు జయప్రకాష్, క్షేత్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్, ఉప కార్యదర్శి చిరువెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణమూర్తి, మహర్షి శిష్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధుయాష్కికి కీలక బాధ్యతలు

**ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా మధుయాష్కి**

**అభినందనలు తెలిపిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 11:** ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్మన్‌గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుయాష్కి గౌడ్కు రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా-- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మధుయాష్కి గౌడ్ అందించిన సేవలు, ముఖ్యంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను పార్టీతో అనుసంధానం చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఏఐపీసీ చైర్మన్‌గా కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థను మరింత బలోపేతం చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ వృత్తి, విద్యా, సాంకేతిక రంగాల్లో ఉన్న నిపుణులను కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానంతో అనుసంధానం చేయడంలో ఏఐపీసీ కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. మధుయాష్కి గౌడ్ నాయకత్వంలో ఏఐపీసీ మరింత క్రియాశీలంగా పనిచేసి పార్టీకి బలమైన వేదికగా ఎదగాలని ఆకాంక్షించారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**విమోచన చరిత్రను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**

**షాద్‌నగర్‌లో ఘనంగా బీజేపీ తిరంగా ర్యాలీ**

**తెలంగాణ విమోచన అమరవీరులకు ఘన నివాళులు**






**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ చౌరస్తా నుంచి ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబన్న, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, దేశభక్తులు జాతీయ జెండాలను చేతబట్టి పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాల రెపరెపల మధ్య సాగిన ర్యాలీ “భారత్ మాతాకీ జై”, “వందే మాతరం”, “జై హింద్” నినాదాలతో షాద్‌నగర్‌ను మార్మోగించింది. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం లభిస్తే, హైదరాబాద్ సంస్థానానికి సెప్టెంబర్ 17, 1948న విముక్తి లభించిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రజలు, రైతులు, యువత, మహిళలు స్వేచ్ఛ కోసం అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించడం సరికాదని, అమరవీరులకు తగిన గౌరవం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించే వరకు బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబన్న మాట్లాడుతూ.. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థికి చేరేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్రను పాఠ్యాంశాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావితరాలకు తెలియజేయాలని అన్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాలకు గౌరవ సూచకంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్, ప్యాట అశోక్, మచ్చ సుధాకర్, వంశీకృష్ణ, మురళి, అమ్ముదాపురం నరసింహ, ఈసనాతి శీను, పిట్టల సురేష్, అరవింద్, పుట్నాల సాయి, ఉదయ్ గౌడ్, రిషి, రణధీర్, రాజు, శీను, మల్లేష్, రఘు, రవి నాయక్, సాయికుమార్, ఉదయ్ కుమార్, వివేక్, అభిలాష్, గట్టు శివ, వేణుగోపాల్, రాకేష్, చందు, పవన్, రాఘవేంద్ర, శివ, వినోద్, శ్రీను, చౌల భాస్కర్, గంధకార్, కుమారి మహేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలో అధిక లాభాలు

**డ్రోన్ పిచికారీతో సమయం,2 సాగు ఖర్చు ఆదా**

**పల్సి (కె)లో డిజిటల్ క్రాప్ సర్వే, డ్రోన్ స్ప్రేయింగ్**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో విస్తృతంగా వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతోపాటు సమయం ఆదా చేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం తలమడుగు మండలం పల్సి (కె) గ్రామంలో పర్యటించిన ఆయన డిజిటల్ క్రాప్ సర్వే, డ్రోన్ ద్వారా పత్తి చేనులో పురుగుమందుల పిచికారీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చేరుకున్న కలెక్టర్‌కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హనుమాన్, విఠలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు ఘన్‌శ్యామ్ పత్తి చేనులో డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారీ చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి, దాని వినియోగం, ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసర పొలాల్లో వాలంటీర్ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విషయమై ఇప్పటికే ఆర్టీసీ డీఎంతో మాట్లాడినట్లు చెప్పారు. పల్సి (కె) నుంచి తాండా వరకు రహదారి మంజూరైందని, డోర్లి రహదారి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని ఐటీడీఏ ద్వారా త్వరలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఫాంపాండ్లు నిర్మించుకుంటే రెండో పంట సాగుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఉన్న ఫాంపాండ్లను బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఫాంపాండ్లతోపాటు పశువుల షెడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని ప్రకృతి వ్యవసాయం చేపట్టే రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో తొలిసారిగా పల్సి (కె) గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇప్పించి, సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.లక్ష మార్జిన్ మనీతోపాటు రాయితీపై బ్యాంకు రుణం అందించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరింత మంది యువతకు డ్రోన్ స్ప్రేయింగ్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని వెల్లడించారు. పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఆదిలాబాద్ లోని స్టడీ సర్కిల్ ద్వారా 100 మంది కానిస్టేబుల్, మరో 100 మంది ఎస్ఐ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను కలెక్టర్ పరిశీలించి, దాని నిర్వహణపై సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. రవీందర్ సింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్, కేవీకే సీనియర్ సైంటిస్ట్ డా. ఎన్. రామగోపాల్ వర్మ, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ నైతం చిన్ను, వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారులు విశ్వామిత్ర వెండి, విశ్వనాథ్, కేవీకే శాస్త్రవేత్తలు డా. రఘువీర్, డా. ఎం. సురేష్, మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రమోద్ రెడ్డి, గ్రామస్థులు, డ్రోన్ ఆపరేటర్లు, సాంకేతిక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

**సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే.**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.**

**సిపిఐ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు.**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ నల్గొండ పట్టణ సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధులకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు .ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన పాలకులు ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్న.ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి ,వి లెనిన్,ప్రద్యుమ్న రెడ్డి,పి ముత్యాలు, యూసుఫ్, నారాయణ, జి నరేందర్, పి వెంకన్న,అంజయ్య, సీతారాములు, జే విజయ, అరుణ ,కే వెంకటేశం,వీరయ్య, పి నరసింహ, శ్రీనివాస్ , చైతన్య,ముత్తయ్య,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

**టీఎస్ఓబీఎంఎంఎస్‌లో సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్. :** రాష్ట్ర ప్రభుత్వం 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందించి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. బీసీ మహిళల ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు, వారి కుట్టు వృత్తిని అభివృద్ధి చేసి, ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నల్లగొండ పట్టణ పరిధిలోని అర్హత కలిగిన బీసీ మహిళలు టీఎస్ ఓబి ఎంఎంఎస్ పోర్టల్‌లో సెప్టెంబర్ 15, 2026లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతలు: 1. బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళ అయి ఉండాలి. 2. ఫుడ్ సెక్యూరిటీ కార్డు (ఖీజ) కలిగి ఉండాలి. 3. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2,00,000/-లకు మించరాదు. 4. దరఖాస్తుదారురాలి వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. 5. ఆధార్ కార్డు కలిగి ఉండాలి. దరఖాస్తుల సమర్పణ. అర్హత కలిగిన మహిళలు ముందుగా టీఎస్ ఓబి ఎంఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం, సంబంధిత దరఖాస్తు ప్రతిని అవసరమైన పత్రాలతో కలిసి నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి. కావున నల్లగొండ పట్టణ పరిధిలోని అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సెప్టెంబర్ 15, 2026లోగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసి, దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు కోరారు.

## ఐ డి ఓ సి కాంప్లెక్స్ వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట సెప్టెంబర్ 11:** నారాయణపేట ఐ డి ఓ సి సముదాయ భవన నిర్మా ణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారు లను ఆదేశించారు. శుక్రవా రం నూతనంగా నిర్మిస్తున్న ఐ డి ఓ సి భవనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలె క్టర్ ఛాంబర్, మినిస్టర్ ఛాంబర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్స్ వాటర్ ఆర్వో ప్లాంట్ వైరింగ్ తదితర పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు వెంటనే అన్ని పను లు పూర్తి చేయాలన్నారు. అలాగే మీటింగ్ హాల్లో స్క్రీ న్ ఏర్పాటు చేయాలన్నా రు. భవనం బయట హార్టి కల్చర్ గ్రీనరీ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించా రు . ఆర్ . అండ్.బి.ఈ. ఈ.వెంకటరమణ , డి.ఈ. రాములు సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2.పనులను పరిశీలించిన కలెక్టర్

## జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 18 ,19 తేదీల్లో కలెక్టరేట్ ముందు నిర్వహించే నిరాహార దీక్ష లు విజయవంతం చేయండి




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .** : జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజెయు నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి , ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి తెలిపారు . ఈ నెల 18 ,19 తేదీలలో నిర్వహించే ఈ రిలే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు . జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో ఈ నెల 18, 19 తేదీల్లో నల్గొండ కలెక్టరేట్ ఎదుట రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజెయునల్గొండ జిల్లా కమిటీ ప్రకటించింది.ఈ దీక్షల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డిలు జర్నలిస్ట్ లతో కలిసి నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డికి శుక్రవారం ఒక అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు.జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన ఇండ్ల స్థలాల సాధన కోసం శాంతియుత పద్ధతిలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కాబట్టి ఈ రెండు రోజుల దీక్షలకు తగిన అనుమతులు మంజూరు చేయాలని వారు తమ లేఖలో కోరారు.ఈ సందర్భంగా టి.యు.డబ్ల్యు.జె. - ఐజెయు నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ ఇళ్లు , ఇళ్ల స్థలాల కోసం ఎన్ని సార్లు ధర్నా లు , ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు , ప్రజా ప్రతినిధులు తాత్కాలిక హామీ లు తప్ప తమ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ నెల 18 ,19 తేదీలలో నిర్వహించే ఈ రిలే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ , వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సలీం , జిల్లా నాయకులు జిల్లా యాదయ్య , సాక్షి శ్రీనివాస్ రెడ్డి ,సయ్యద్,చింత యాదయ్య , రామ్ ప్రసాద్ , రెడ్డి పల్లి యాదగిరి , రెమిడాల మధు , ముచ్చర్ల విజయ్ , కారింగు శ్రీనివాస్ , దశరథ , సాగర్ , మదనా చారి , అశోక్, లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రత్యేక అవసరాల పిల్లల సేవలో నిర్లక్ష్యం వద్దు

### కలెక్టర్ ప్రియాంక




**నారాయణపేట సెప్టెంబర్ 11:** నారాయణపేట జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారి అవసరాలు ఏమిటి, వారికి ప్రభుత్వం తరపున అందుతున్న పథకాలు, సేవలు అనే విషయాలపై తల్లిదండ్రు లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందనీ ఏమాత్రం నిర్లక్ష్యం వహించిద్దని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. శుక్రవారం ప్రత్యేక అవసరా లు కలిగిన తల్లి దండ్రులకు అవగాహనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.జిల్లా కేంద్రం లోని యస్ ఆర్ గార్డెన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థుల తల్లి దండ్రులకు సూచనాలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలకు రావాల్సిన పెన్షన్ వస్తుందా లేదా, వారు ఏదైనా పాఠశాలకు అనుసంధానమై ఉన్నారా, ఐఆర్‌పీలు వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన సేవలు అందిస్తున్నారా అనే విష యాలను అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించా రు. గత కొన్ని రోజుల క్రితం విద్యాశాఖ ఆధ్వర్యంలో పిల్లలను హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ కు తీసుకెళ్లడం జరిగిందని, అదే విధంగా ఆసక్తి ఉన్న మరికొంతమంది పిల్లలకు కూడా మరోసారి సందర్శన ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు వారాల్లో ఈ కార్య క్రమాన్ని ప్రణాళిక చేసి నిర్వ హించాలని సూచించారు.

అలాగే, ఈరోజు ఇక్కడ ఉన్న పిల్లలందరికీ పెన్షన్ అందుతుందా లేదా అనే విషయాన్ని అధికారులు, ఐఆర్‌పీలు ప్రత్యేకంగా పరిశీలించాలని, ఎవరికైనా పెన్షన్ అందకపోతే, వారికి అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై అవ గాహన కల్పించాలన్నరు. అదేవిధంగా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం, యూడీఐడీ క్యాంపులకు పిల్లలను తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఒకటి లేదా రెండు రోజులు ప్రణాళిక రూపొందించి ఇంకా ధ్రువ పత్రాలు పొందని పిల్లలను గుర్తించి, వారిని క్యాంపు లకు తీసుకెళ్లి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయించా లన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి పెన్షన్ కోసం దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉన్న ఐఆర్‌పీలు ప్రతి కుటుంబం తో ప్రత్యేకంగా అనుసంధా నమై, అవసరమైన సమా చారాన్ని సేకరించి, పిల్లలకు అందాల్సిన సేవలు అందే లా చూడాలని,ఈ విషయం లో జిల్లా విద్యాశాఖ అధికా రి, డీఆర్‌డీఓ అధికారులు సమన్వయంతో పనిచేయ లన్నారు.గత కొన్ని రోజుల క్రితం ఉట్కూర్‌లో నిర్వహిం చిన వెరిఫికేషన్ సందర్భం గా, ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు వినికిడి పరికరాలు అందిం చడం జరిగిందని పేర్కొన్నా రు. మాటలు రాని లేదా వినికిడి సమస్యలు ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన సహా యం అందించడం మనం దరి బాధ్యత అని గుర్తు చేశారు. అదేవిధంగా, రేపు 15వ తేదీన అలంకో సంస్థ సహకారంతో మన జిల్లా స్థాయిలో మరో ప్రత్యేక క్యాంపు నిర్వహించబోతు న్నమని, ఈ కార్యక్రమంలో అధికారులు, ఐఆర్‌పీలు, తల్లిదండ్రులు, పిల్లలు తప్ప నిసరిగా పాల్గొనాలని, ఇంకా ఈ సమాచారం తెలి యని పిల్లలు, కుటుంబాల ను కూడా గుర్తించి కార్యక్ర మానికి తీసుకురావాల న్నారు.తల్లిదండ్రులకు ప్రత్యేకంగాఈ కార్యక్రమా నికి వచ్చిన తల్లిదండ్రులం దరికీ నా ప్రత్యేక అభినంద నలు తెలియజేస్తున్నాను.

పిల్లలను పెంచడం అనేది ప్రతి తల్లిదండ్రికి ఒక గొప్ప బాధ్యత. అయితే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను పెంచడానికి మరింత ఓర్పు, సహనం, ప్రేమ, అంకితభా వం అవసరం. మీరు చూపి స్తున్న ఆప్యాయత, సహ నం, కృషి నిజంగా అభినం దనీయం అని కొన్ని ఆడా రు. ప్రతి చిన్నారిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ, ఆసక్తి లేదా కళ దాగి ఉంటుంది, అది చిత్రలే ఖనం కావచ్చు, సంగీతం కావచ్చు, క్రీడలు కావచ్చు, చదువు కావచ్చు లేదా మరే దైనా నైపుణ్యం కావచ్చు.

ఆ ప్రతిభను మనం గుర్తిం చి, పిల్లలను ప్రోత్సహిస్తే, వారికి తగిన అవకాశాలు కల్పిస్తే, వారు తమ జీవితం లో తప్పకుండా మంచి విజ యాలు సాధించగలరని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్లో ఉన్న ప్రత్యేక ఆసక్తి, ప్రతిభను గుర్తించి, దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించి, వారి భవిష్య త్తును ఆత్మవిశ్వాసంతో నిర్మించేందుకు మనమం దరం కలిసి కృషి చేయాల ని, ఇక్కడికి విచ్చేసిన పిల్లలందరికీ, తల్లిదండ్రు లందరికీ, అధికారులందరికీ మరోసారి నా శుభాకాంక్షలు తెలుపుతు, ఆ భగవంతుని ఆశీస్సులు మీ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూన్నట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో డి ఈ వో గోవిందరాజు,రాజేందర్, నాగరాజ్,నారాయణపేట ఎం.ఈ.ఓ.డి పి ఆర్ ఓ రషీద్ , డాక్టర్ జగదీష్ అపోలో హాస్పిటల్ చిల్డ్రన్ స్పెషలిస్ట్, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## 17ను సెప్టెంబర్ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

### కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**సెప్టెంబర్ 11:** సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.భారతదేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం లభిస్తే, హైదరాబాద్ సంస్థానానికి సెప్టెంబర్ 17, 1948న విముక్తి లభించిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రజలు, రైతులు, యువత, మహిళలు స్వేచ్ఛ కోసం అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యం త కీలకమైన రోజని, హైద రాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని తెలం గాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమర వీరుల త్యాగాలను భావిత రాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించ దం సరికాదని, అమరవీ రులకు తగిన గౌరవం కల్పించాలని కాంగ్రెస్ ప్రభు త్వాన్ని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించే వరకు బీజేపీ తన పోరా టాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మర్చిపోకూ డదన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థికి చేరేలా కార్యక్రమాలు నిర్వహించా ల్సిన అవసరం ఉందన్నా రు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్రను పాఠ్యాం శాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావితరాలకు తెలియజేయాలని అన్నా రు.తెలంగాణ విమోచన పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తు న్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నా రు. సెప్టెంబర్ 17ను తెలం గాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్:1.నందు నామాజీ

# గణేష్ ఉత్సవాల బందో బస్తులో అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

### ఎస్పీ వినీత్

నారాయణపేట సెప్టెంబర్ 11:గణేష్ ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం సందర్భం గా జిల్లాలో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్ర తా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగం సిబ్బందితో ఎస్పీ సమావేశమై ఉత్సవా ల సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, సిబ్బంది విధులు, అప్రమ త్తత తదితర అంశాలపై ఎస్పి దిశానిర్దేశం చేశారు. గణేష్ ఉత్సవాలు పూర్త య్యే వరకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధుల్లో పూర్తి అప్రమత్త తతో ఉండాలని ఎస్పీ సూచించారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతాయుత వైఖరితో పనిచేయాలని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమ ర్థవంతంగా ఎదుర్కొనేందు కు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని తెలిపారు.గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వర కు అత్యవసర పరిస్థితులు మినహా ఎవరికీ సెలవులు ఉండవని, ప్రతి ఒక్కరూ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోనే అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండటం ద్వారా బందోబ స్తు విధులను మరింత సమ ర్థవంతంగా నిర్వహించ వచ్చని తెలిపారు.ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు సివిల్ పోలీస్ విభాగానికి వెన్నె ముకలాంటి వారని ఎస్పీ పేర్కొన్నారు. గణేష్ ఉత్స వాలు, నిమజ్జన కార్యక్ర మాల సందర్భంగా సివిల్ పోలీసులతో సమన్వ యంతో పనిచేస్తూ బందోబ స్తు విధులను విజయవం తంగా నిర్వహించేందుకు ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచిం చారు. సిబ్బంది మధ్య సమన్వయం, సమాచార మార్పిడి, టీమ్ వర్క్‌తో విధులు నిర్వహించాలని అలాగే ఉత్సవాల సమ యంలో ప్రజలతో మర్యాద గా, సంయమానంతో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది వారి విధులు, సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కి ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురా వాలని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. విధులు నిర్వహించే సిబ్బంది సంక్షే మానికి పోలీస్ శాఖ ఎల్ల ప్పుడూ ప్రాధాన్యత ఇస్తుం దని తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, బందో బస్తు తదితర అంశాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్య మని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్,ఆర్ ఐ విజయ్ భాస్కర్,ఎస్ బి ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,ఆర్ ఎస్సై లు శివ శంకర్, శ్వేత, శిరీష, శివయ్య, ఆర్ముడు రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.



ఫోటో రైట్ అప్:4.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి

## సూర్యతండా ప్రభుత్వ పాఠశాలలో 'ఫ్రీ' యూనిఫాం, షూస్

### సర్పంచ్ రాందాస్, ప్రధానోపాధ్యాయులు హాజ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్** : మండలంలోని సూర్యతండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠశాల యూనిఫాంలు, బూట్లు, సాక్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజ్య ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాందాస్, వార్డు సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లు, సాక్సులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఉచిత యూనిఫాంలు, బూట్లు, సాక్సుల పంపిణీ వల్ల విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాందాస్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులపై కూడా కార్యక్రమంలో చర్చించారు. విద్యార్థుల హాజరు, చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు హరిదాస్, గ్రామస్తులు హరియా నాయక్, ఉపాధ్యాయులు రాజేష్, సుజాత, విజయకుమారి, వీరన్న, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### బోదునంపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్,మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి బీఆర్ఎస్ లో చేరిక

### పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ శేఖర్ మరియు మాజీ ఉపసర్పంచ్ లింగా రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్నగర్ కార్యాలయంలో శేఖర్ మరియు లింగారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ మరియు రాష్ట్రంలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని రానున్న రోజుల్లో మరిన్ని చేరికలతో పార్టీ మరింత శక్తివంతంగా మారుతుందని,మళ్ళీ కేసీఆర్ ముఖ్య మంత్రి అవుతారని,కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల కాలంలో జరిగిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు నుండి కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారు 2025 సర్పంచ్ ఎన్నికలలో బొదునంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్తిగా పోటీ చేసిన అశోక్ 11 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోవడం తో అప్పడి నుండి స్తబ్దుగా ఉన్నారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కొరకు చేస్తున్న పోరాటాలను మరియు ప్రజలలో వారికి ఉన్న ఆదరణను చూసి ఆకర్షితునై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.అతి త్వరలో గ్రామం నుండి భారీ స్థాయిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేఖర్ పంతులు,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూలోక్ రెడ్డి,భూక్య సతీష్ కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్..





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గ్రామం కోరుకొండపల్లి బాధిత కుటుంబాలకు అండగా ఉంటా...- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ ఇటీవల అకాల మరణం చెందిన పలువురి కుటుంబ సభ్యులను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ స్థానిక సర్పంచ్ యాసాడి బాలాజీ రెడ్డి మరియు మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు భాదిత కటుంబాలను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు.. కోరుకొండపల్లి గ్రామ పరిధిలోని మెగ్యా తండాలో ఇటీవల మృతి చెందిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య సతీష్ తండ్రి భూక్యా రామ్ కోటి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. రామ్ కోటి కుమారులు భూక్య లక్ష్మణ్, భూక్య సతీష్, భూక్య విజేందర్లతో మాట్లాడి ఓదార్చారు.కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.? అదేవిధంగా కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వేం నరేందర్ రెడ్డి అనుచరులు మూల భూలోక్ రెడ్డి తమ్ముడు మూల ఆనంద్ రెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంద్ రెడ్డి కుమారుడు మూల రాజ వర్ధన్ రెడ్డి, సోదరుడు మూల భూలోక రెడ్డిలను పరామర్శించి,ఆనంద్ మరణం వారి కుటుంబానికి తీరని లోటని,వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్,బీరం గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగేల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేడి ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్,వార్డు సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడ్తాల్ లో 11వ ఏటా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

### పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**కడ్తాల్, సెప్టెంబర్ 11 ( లోకల్ గైడ్):** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గత 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కుటుంబ సభ్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల పి ఏ సి ఎస్ చైర్మన్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డి సి సి బి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.00 గంటలకు కడ్తాల్ పట్టణంలోని పాల శీతలీకరణ కేంద్రం వద్ద (గ్రామం ౘ మండలం కడ్తాల్, రంగారెడ్డి జిల్లా) ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పి ఓ పి) విగ్రహాలకు బదులుగా సహజ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిద్దాం, మట్టి వినాయకున్ని పూజిద్దాం, పర్యావరణాన్ని సంరక్షించుకుందాం" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కడ్తాల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి మట్టి గణపతులను తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## సీతారాంపురంలో ఎస్ఐఆర్ ఓటర్ల ధృవీకరణ




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ :** ఓటర్ల జాబితా సమగ్ర పునఃపరిశీలన (సార్ )లో భాగంగా సీతారాంపురం గ్రామ పంచాయతీలో ఓటర్ల వివరాల ధృవీకరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, పోలం పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ హేమలత బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. వివరాల్లో తప్పులు, మార్పులు ఉన్నట్లయితే సంబంధిత ప్రక్రియ ద్వారా సరిచేయనున్నట్లు తెలిపారు. హేమలత సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఓటర్ల జాబితా ఖచ్చితంగా రూపొందించడం ఎంతో ముఖ్యమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించి సార్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన



**మహేశ్వరం: (లోకల్ గైడ్) సెప్టెంబర్ 11: రియల్టర్ ఆత్మహత్య** : రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రియాల్టర్ రామ్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పులు వెంచర్ వివాదాలు ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది.... కందుకూరు మండలం నేదునూరు గ్రామానికి చెందిన బాణాల రామ్ రెడ్డి... హైదరాబాద్ మణికొండ లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. 2018లో పటాన్‌చెరువు ప్రాంతంలో నివి పేరుతో 250 ఎకరాల భూమిని బల్దేవ్, నరసింహారావు, మూర్తి తదితరులు వద్ద డెవలప్మెంట్ కు తీసుకున్నాడు. అయితే ఆ భూమిపై లిటికేషన్‌లు ఉండడంతో వాటిని సరి చేసేందుకు భారీగా అప్పులు పెట్టారు. 2018 నుండి ఇప్పటివరకు డెవలప్మెంట్ ఆలస్యం అవ్వడం, మరోవైపు భూ యజమానులు భూమిని ఇవ్వము అని వేదించడం , అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడని బంధువులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో నిన్న నేదునూరు లోని తన ఫామ్ హౌస్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

సి. ఐ. వెంకటేశ్వర్లు, కందుకూరు ,

గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణా రెడ్డి తెలిపారు.

మహేశ్వరం అవషం :

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# శ్రీశైలంలో సమృద్ధిగా నీళ్లు .

వ్యవసాయ రంగానికి సాగు నీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం.

రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీపై ఉన్న ద్యాస రైతులపై లేదు.

కెఎల్ఐ పంపులు 24గంటలు నడపాలి.

అంతరాయం లేని కరెంట్ ఇవ్వాలి.

మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి డిమాండ్.



శ్రీశైలంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నప్పటికి వ్యవసాయ రంగానికి సాగు నీరు అందించలేని అసమర్థ ప్రభుత్వమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. శుక్ర వారం రేవల్లి మండలం గౌరీదేవిపల్లి వద్ద మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం స్టేజ్ - 3 పంప్ హౌస్ ను జిల్లా బీ ఆర్ ఎస్ మాజీ మం త్రుల, మాజీ ఎమ్మెల్యేల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీళ్లు ఉన్నా సాగుజాలలు అందించలేని అసమర్థ రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ఆయన ద్వజమెత్తారు. ఎదేచ్ఛగా ఆంధ్రా ప్రభుత్వం నీళ్లను తరలిస్తుంటే, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్థూ ఉమ్మడి పాలమూరు రైతులను హరిగోస పడుతుందన్నారు . కెఎల్ ఐ పంపులు 24గంటలు నడిపి రైతులకు సాగు జలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ మొదలైన్నప్పటి నుంచి ప్రభుత్వాన్ని అలెర్ట్ అప్రమత్తం చేస్తున్నామని ఆయన చెప్పారు. ఎగువ నుంచి వరద నీరు వచ్చిన ఉపయోగించుకోలేని స్థితిలో రేవంత్ ప్రభుత్వం ఉందన్నారు. శ్రీశైలం లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికి ఉపయోగించుకో వడంలేదని, పోతిరెడ్డిపాడు నుంచి ఆంధ్ర కు నీళ్ళు తరలించుకు పోతున్న పట్టించుకోవడం లేదన్నారు. రోజుకు పది నుంచి పన్నెండు టీ ఏం సీ ల నీళ్ళు ఏపీ తీసుకెళ్తుందని, తెలంగాణ రెండు వందల రోజులు పంప్ లు నడిపితే 40 టీ ఏం సి నీళ్ళు మాత్రమే తీసుకోగలదని ఆయన చెప్పారు. కల్వకుర్తి పంప్ లు ఐదు కలిపితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ఒక్క మోటర్ తో సమానమని, అటువంటి పంప్ లు పది పెట్టారని ఆయన చెప్పారు. ఉన్న నీళ్ళు తెలివిగా వాడుకోవడం ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. శ్రీశైలం లో ఉన్న నీళు ళ్ళ యాసంగి పంటకు కూడా ఇవ్వొచ్చున్నారు. ఫ్యూచర్ సిటీ,అన్నదమ్ముల దందా మీద వున్న శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో ముఖ్య మంత్రి కి లేదన్నారు.

# పేదల కంటి చూపుకు 'ఐక్యత' అండ!

కడ్తాల్‌లో 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

తొలి రోజే 350 మందికి కంటి పరీక్షలు.. 180 మందికి ఉచిత కంటి అద్దాలు.. 30 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక





**లోకల్ గైడ్ కడ్తాల్/ ఆమనగల్లు, సెప్టెంబర్ 11:** పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ ముఖ్య నిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల పరంపర కొనసాగుతోంది. ఇందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్‌లో శుక్రవారం 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమైంది. కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్‌లో శంకర నేత్రాలయ, చెన్నైకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. తొలిరోజే కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి 600 మందికి పైగా ప్రజలు శిబిరానికి తరలిరాగా, 350 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. 180 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరో 30 మందిని కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.ఐదు మండలాల్లో 5 శిబిరాలు.. వేలాది మందికి సేవలు వెల్దండ మండలంలో ప్రారంభమైన ఈ ఉచిత కంటి వైద్య సేవల ప్రయాణం ఆమనగల్లు, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో విజయవంతంగా కొనసాగి ప్రస్తుతం కడ్తాల్‌కు చేరుకుంది. ఇప్పటివరకు ఐదు మండలాల్లో నిర్వహించిన ఐదు శిబిరాల ద్వారా 19,200 మందికి పైగా కంటి పరీక్షలు, 722 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 13,075 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డబ్బులు లేక కంటి సమస్యలను భరిస్తూ జీవించాల్సిన పరిస్థితి ఏ ఒక్క పేద కుటుంబానికీ రాకూడదన్నారు. కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి పరీక్షల నుంచి అవసరమైన శస్త్రచికిత్సలు, కంటి అద్దాల పంపిణీ వరకు వీలైనంత ఎక్కువ మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఐదు మండలాల్లో ప్రజల నుంచి లభించిన ఆదరణ, ఆశీర్వాదం సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రేరణగా నిలిచిందన్నారు. ప్రజల ఆరోగ్యం, పేద కుటుంబాల సంక్షేమం కోసం ఐక్యత ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు . కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు 6వ మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిత శస్త్రచికిత్సలకు ప్రత్యేక ఏర్పాట్లు కడ్తాల్‌లో జరుగుతున్న 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు ఉచిత కంటి పరీక్షలు, సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యం పొందలేని పేదలకు ఉచిత పరీక్షలు, కంటి అద్దాలు, శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వరుసగా శిబిరాలు నిర్వహించడం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో భవిష్యత్తులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు కడ్తాల్ మండల ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పలువురు ప్రముఖుల రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడు ఆసిఫ్ అలీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్.ఎన్. రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తేజురాం, బిక్యా నాయక్, చిట్టి రమేష్, గోపి నాయక్, రమేష్, సీనియర్ నాయకులు చందోజీ, అప్పం శ్రీను, రవీంద్ర రెడ్డి, కంబళ్ల పరమేష్, వెంకటేష్, జహంగీర్ బాబా, లక్ష్మీనారాయణ, శంకర్, వీరేష్, యువజన నాయకులు బోసు రవి, జలీల్, విష్ణు, మల్లేష్, నగేష్, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు రఘు, లింగం, మల్లేష్, మల్లేష్ నాయక్, శంకర నేత్రాలయ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలపై ఆరా

సర్పంచ్ హేమలత బాలాజీ పాఠశాల సందర్శన



పొలం పల్లి, సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్: పొలం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ సందర్శించి పాఠశాలలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించిన ఆమె విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధనా విధానం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అదేవిధంగా తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలలో గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హేమలత బాలాజీ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**అశ్వాపురం : జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్):** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి భూ సరిహద్దులను కచ్చితంగా నిర్ధారిస్తూ భూ రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్, ట్యాబ్ పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ విధానంలో సర్వే నిర్వహించడం వల్ల సమయం, సిబ్బంది ఆదా కావడంతో పాటు ట్యాబ్‌లో నమోదైన సమాచారాన్ని నేరుగా కంప్యూటర్, ఆటోక్యాడ్‌లోకి మార్చుకునే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అమ్మగారిపల్లి, కుమ్మగూడెం పరిధిలో కాడస్ట్రల్ మ్యాపులు, పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సుమారు 1,900 ఎకరాలకు పైగా భూముల సరిహద్దులను నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. 1920ల నాటి ఫసలీ రికార్డులతో పాటు బూర్గంపాడు తాలూకాకు సంబంధించిన పాత రికార్డులను పరిశీలిస్తున్నట్లు అధికారులు వివరించారు. మూడు తరాలుగా భూములను అనుభవిస్తున్నప్పటికీ రికార్డుల్లో ఉపవిభజనలు నమోదు కాకపోవడంతో ఎదురవుతున్న సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గోదావరి వరదలు, భూమి కోతల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పాత భూ సరిహద్దులు మారిపోయాయని అధికారులు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పరిసరాల్లో కొన్ని చోట్ల సుమారు 250 మీటర్ల మేర భూ సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకున్నట్లు వివరించారు. 57/1 తదితర సర్వే నంబర్లలో నీట మునక, ఇసుక మేటల కారణంగా పాత భూ గుర్తులు కనుమరుగైనట్లు తెలిపారు. కేఎంఎల్ ఫైళ్ల ఆధారంగా సుమారు 7.91 కిలోమీటర్ల మేర సరిహద్దులను గుర్తిస్తున్నామని, రోజుకు సుమారు 2 కిలోమీటర్ల చొప్పున సర్వే నిర్వహించి 2 నుంచి 4 రోజుల్లో పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. పాత రికార్డులను సమగ్రంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు భూములపై స్పష్టత కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ప్రాంతంలో రహదారి నిర్మించాలని కలెక్టర్‌ను కోరగా, అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ సీఎస్ఆర్ నిధులతో అవసరమైన మేరకు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసీల్దార్ సూర్యప్రకాష్, సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి సాధ్యం

రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ చిట్యాల జగదీశ్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఆదిలాబాద్: సీసీఐ సిమెంట్ పరిశ్రమను పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న నిరాహార దీక్షలు నేటితో 34వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్ష కార్యక్రమంలో యూనిస్ అక్బాని, సాజితుద్దీన్, ఏజాజ్ ఆధ్వర్యంలో ఖానాపూర్, శాంతినగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.దీక్షా శిబిరాన్ని రిటైర్డ్ కార్మిక శాఖ అధికారి జగదీశ్ రెడ్డి సందర్శించి, దీక్ష చేస్తున్న యువకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సీసీఐ పరిశ్రమకు 100 ఏళ్లకు సరిపడా ముడిసరుకు అందుబాటులో ఉన్నప్పటికీ పరిశ్రమ మూతపడటంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, యువత మరియు కార్మికుల ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. మార్కెట్లో మంచి విలువ కలిగిన సిమెంట్‌ను ఉత్పత్తి చేసే సీసీఐ పరిశ్రమను కోల్పోవడం బాధాకరమన్నారు. పరిశ్రమను తిరిగి,పునఃప్రారంభించుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.రమాయి సిమెంట్ పరిశ్రమ కూడా త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని, సిమెంట్ పరిశ్రమలు అందుబాటులోకి వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జగదీశ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్జగిరి నారాయణ, దాసరి రమేష్, అశోక్ స్వామి, ముజాహిద్, జావిద్, సమీర్, షేక్ బొట్టు, కైఫ్ హైమద్, అవేస్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రోగ్రాం

బీసీ సబ్‌కులాల వారీగా జనగణన చేపట్టాలి

కేంద్రం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి:

మాజీ మంత్రి జోగు రామన్న




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఆదిలాబాద్: బీసీ జనగణనను సబ్‌కులాల వారీగా చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, నేటికీ ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం బీసీల అభివృద్ధిని అడ్డుకోవడమేనని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీ సంఘాల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. బీసీ కులగణనలో సబ్‌కులాల వారీగా జనాభా వివరాలను సేకరించి, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సబ్‌కులాల వారీగా బీసీ జనగణన ప్రతిపాదనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్ నేతృత్వంలో అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉద్యమిస్తున్నారని తెలిపారు. బీసీలకు సబ్‌కులాల వారీగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న సమయంలోనూ బీసీ జనాభాను సబ్‌కులాల వారీగా లెక్కించి, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలనే అంశాన్ని పలుమార్లు ప్రతిపాదించామని జోగు రామన్న గుర్తు చేశారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ఆయన కోరారు. బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించకపోతే, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్మ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని జోగు రామన్న హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో చిక్యల దత్తు కలల శ్రీనివాస్, బండరి దేవన్న, అశోక్, పండ్ల శీను, డివిటి రాజు, గంద్రత్ రమేష్, పసుపుల రమ ఉమామహేశ్వరి, గంగమ్మ,,నవత జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# నూతన హిందూ ఉత్సవ సమితి సభ్యులను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఆదిలాబాద్: హిందూ ఉత్సవ సమితి నూతన సభ్యులుగా ఎన్నికైన లచ్చన, జెంగ్గిలి వెంకట్, కమ్మల సంతోష్‌లను మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ.. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు ప్రజలకు మరింత ఉపయోగపడాలని కోరారు. నూతన సభ్యులు చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే నూతన సభ్యులకు అండగా ఉంటామని జోగు ప్రేమేందర్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నూతన సభ్యులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గణేష్ విగ్రహాల ప్రతిమల పంపిణీ




**శంషాబాద్ లోకల్ గైడ్: సెప్టెంబర్11.:** పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ మట్టి వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయాలనీ శంషాబాద్ జోనల్ కమిషనర్ కుమారి కె చంద్రకళ తెలిపారు. వినాయక చవితి వేడుకలను వ ర్యా వ ర ణ వి ా త ం గా నిర్వహించాలనే ఉద్దేశంతో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ సర్కిల్-18 డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు సమక్షంలో శుక్రవారం పర్యావరణహిత గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ, శంషాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రతినిధి శ్రీ నాగరాజ్ యాదవ్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ....పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి ఇతర పర్యావరణహిత గణేష్ విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు పర్యావరణహిత విధానాలను పాటించాలని, పరిశు భ్రమైన పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.దపర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రతినిధి నాగరాజ్ యాదవ్ అధికారులు అభినందించారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా "పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకుందాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# స్వచ్ఛమైన గానుగ నూనె ఆరోగ్యానికి మేలు: కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** రసాయనాలు లేకుండా పురాతన పద్ధతిలో ఎద్దుల గానుగ ద్వారా తీసే స్వచ్ఛమైన నూనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో తోట రాణి - శ్రీధర్ దంపతులు ఏర్పాటు చేసిన 'నిధి నేచురల్ ఫార్మింగ్' ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనే తొలిసారిగా సంప్రదాయ పద్ధతిలో స్వచ్ఛమైన నూనె ఉత్పత్తిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్యానికి దోహదపడే ఇలాంటి సహజసిద్ధ యూనిట్లకు ప్రభుత్వం నుంచి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని, సబ్సిడీతో కూడిన రుణాలు సైతం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ శంకర్, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలనిమంత్రి శ్రీధర్ బాబుకి వినతి పత్రం



**శంషాబాద్,ప్రతినిధి సెప్టెంబర్11 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరుపేదలకోసం ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం సిపిఐ పార్టీ శంషాబాద్ మండలం కార్యదర్శి నర్రా గిరి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు ని కలసి మినిస్టర్ కోటర్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి కార్మికులు జీవనో ఉపాధి కోసం శంషాబాద్ కు వలస కార్మికులు వేలాదిగా నివసిస్తున్నారని వారు గుర్తుచేశారు. లేబర్ అడ్డాల దగ్గర ఉపాధి లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వేలాదిమంది కార్మికులు ఉన్నందున శంషాబాద్ లోనీ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఐదు రూపాయల భోజనాన్ని (ఇందిరమ్మ క్యాంటీన్) ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబుని కోరడం జరిగిందని పేర్కొన్నారు. తప్పకుండా శంషాబాద్ లో ఐదు రూపాయల భోజనాన్ని ఏర్పాటు చేసే విధంగా చూస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇవ్వడం జరిగింది నేతలు పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలి

# జిల్లా కలెక్టర్ రాజర్షిషా దిశానిర్దేశం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** ఈ నెల 17న నిర్వహించనున్న 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వేడుకల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 17 న కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజాపాలన దినోత్సవ ప్రధాన వేడుకలు జరుగుతాయని, ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను, ప్రొటోకాల్, వీఐపీ ఆహ్వానం, డయాస్ ఏర్పాట్లను ఆర్డీవో, తహసీల్దార్లు సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేదిక పూల అలంకరణ, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచడం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, శాంతి భద్రత, బందోబస్తు ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, డీఆర్వో స్రవంతి, జడ్పీ సీఈవో రవి, పర్యవేక్షకురాలు శైలజతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా కలిసికట్టుగా సాగాలి: కలెక్టర్ రాజర్షిషా

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** గ్రామస్తులంతా ఐక్యంగా ఉన్నప్పుడే గ్రామం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం : తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో క్షేత్ర స్థాయిలో సందర్శించిన ఆయన, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలోని రైతులు పండించిన జొన్న పంటను బయటి మార్కెట్లకు తీసుకెళ్లే శ్రమ లేకుండా, స్థానికంగానే కొనుగోలు పూర్తయ్యేలా బాధ్యత తీసుకున్న సర్పంచ్‌ను, సహకరించిన గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతులు మెరుగ్గా ఉండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రధాన సమస్యగా మారిన పెద్ద నాలా పనులకు సంబంధించి ఇప్పటికే సంబంధిత ఎస్ఈతో మాట్లాడామని, త్వరలోనే పనులు ప్రారంభించి రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ స్థలాల గుర్తింపు ప్రక్రియపై తహసీల్దార్ నుంచి నివేదికలు అందాయని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గుడిసెల్లో నివసించే అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేస్తామని, సమస్యల పరిష్కారంలో ఎక్కడైనా జాప్యం జరిగితే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ శంకర్, సర్పంచ్ నారాయణ రెడ్డి, ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు ఆర్థిక వెసులుబాటు.. సర్పంచ్‌ల హర్షం

### మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**మిడ్జిల్ సెప్టెంబర్ 11(లోకల్ గైడ్ ):** గ్రామ పంచాయతీలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మిడ్జిల్ మండల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చిత్రపటానికి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎడ్ల శంకర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, వెసులుబాటు కల్పించడం ద్వారా తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి అత్యవసర పనులను సకాలంలో చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ పంచాయతీల పనితీరును మెరుగుపరచడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇదే విధంగా నిధులు, అధికారాలు అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్‌లు కోరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు పంచాయతీలకు అవసరమైన సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, జంగిరెడ్డి, శ్రీశైలం, రాములు, నాగరాజు గౌడ్, రాజు నాయక్, ధర్మానాయక్, చందు నాయక్, మల్లేష్, రమేష్, శంకర్ నాయక్, భాస్కర్ నాయక్, బరిగల రమేష్ తదితరులతో పాటు మిడ్జిల్ మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కంచన్‌పల్లిలో వైద్య శిబిరం



**మిడ్జిల్, సెప్టెంబర్ 11:(లోకల్ గైడ్ ):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మీర్జా ఆదేశాల మేరకు కంచన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబు, కాళ్లు, ఒళ్లు నొప్పులు తదితర సమస్యలతో సుమారు 100 మంది శిబిరానికి హాజరయ్యారు. వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. షుగర్, బీపీ పరీక్షలు కూడా చేశారు. క్షయ వ్యాధి అనుమానితులు 25 మంది నుంచి స్పుటం నమూనాలను సేకరించారు. పరీక్షల్లో క్షయ నిర్ధారణ అయితే వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించడంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్ శశాంక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, సంపత్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్‌రాజ్, ఏఎన్ఎం పారిజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేఎల్ఐ నీటిని ఆపితే రైతుల పంటలు ఎండిపోతాయి

### అరకొరగా నీళ్లు వదిలి రైతులను నట్టేట ముంచడం దారుణం..

### బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకుడు పల్లె తిరుపతి



**మిడ్జిల్, సెప్టెంబర్ 11:(లోకల్ గైడ్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు పల్లె తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) ద్వారా సాగునీరు అందిస్తామని రైతులకు భరోసా ఇచ్చి, కేవలం 15 రోజుల పాటు నీటిని విడుదల చేసి హఠాత్తుగా నిలిపివేయడం దారుణమన్నారు.కేఎల్ఐ నీటి విడుదలపై ఆధారపడి రైతు లు వరి, వేరుశనగతో పాటు ఇతర పంటలను సాగు చేశారని తెలిపారు. ప్రస్తుత నీటిని నిలిపివేయడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని పేర్కొన్నారు. అరకొరగా నీటిని విడుదల చేసి రైతులను నష్టాల పాల్జేయడం ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం ఇకనైనా కాలయాపన చేయకుండా కేఎల్ఐ కాల్వల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని పల్లె తిరుపతి డిమాండ్ చేశారు. తక్షణమే నీటిని విడుదల చేయకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వ తీరును నిలదీస్తూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గణేష్ నిమజ్జన ప్రాంతాలలో నీటిమట్టలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

**నారాయణపేట సెప్టెంబర్ 11:**గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతోంది. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుం డా అవసరమైన అన్ని భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికా రులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్,ఆర్డీఓ రమేష్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సంబంధిత పోలీస్ అధికారులు, మున్సిపల్, ఎలక్ట్రికల్, రెవెన్యూ,ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారు లు కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి పల్లి చెరువు, ఉట్కూరు పెద్ద చెరువు, మక్తల్ దండు మూల చెరువు, కృష్ణలోని కృష్ణ నది ప్రాంతాలను చెరువుల వద్ద నీటి మట్టా లను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ప్రస్తుతం గణేష్ లు పెద్దగా ఉంటే చెరు వులలో వాటర్ లెవెల్స్ తక్కువగా ఉన్నందున పెద్ద గణేష్ లకు కృష్ణ నదిలో లేదా ఇతర ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది అని తెలిపారు. అలాగే భక్తులు, నిర్వాహకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో చెరువుల్లో నీటి లోతు, నీటి పరిస్థితి, నిమజ్జన ప్రాంతాల భద్రత, లైటింగ్ సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత, క్రేన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్, వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రజల ప్రవేశ--



నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో రాత్రి సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినంత విద్యుత్ , లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా చెరువు పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చెరు వులను నీటిమట్టాలను పరిశీలించడం జరిగిందని, పై అధికారుల చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవ డం జరుగుతుంది అని తెలిపారు. కృష్ణా నదికి లేదా చెరువు లోతు ప్రాంతాలను గుర్తించి అక్కడ నిమజ్జనం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువుల వద్ద ముందస్తు అవసరమైన ఏర్పాట్లను అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాం తంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముంద స్తు భద్రతా చర్యలు చేపట్ట దంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు.గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమం శాంతియుత వాతావ రణంలో, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ముంద స్తు చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఫోటో రైట్ అప్:5.నీటి మట్టం పరిశీలించిన అధికారులు

# గురువులకు ఘన సన్మానం.. కళలకు పెద్దపీట

గురువందనం--వినాయక చవితి వేడుకలు ఘనంగా.. నాట్య గురువు డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావుకు సన్మానం

కార్యక్రమాన్ని జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ & గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించగా.. సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు. ఏర్పాట్లను పర్యవేక్షించారు.



**హైదరాబాద్ సెప్టెంబర్ 11 లోకల్ గైడ్ (ప్రతినిధి) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, వినాయక చవితి సందర్భంగా జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ & గ్లోబల్‌ఈవెంట్స్‌ఆధ్వర్యంలోనిర్వహించినగురువందనం--వినాయక చవితి వేడుకలు శుక్రవారం లక్డీకాపూల్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కళాకారులు, నృత్య, సంగీత గురువులు పాల్గొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టిక సంఘం ప్రెసిడెంట్ శ్రీ రాజయ్య శిరిసిల్ల, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ కోలేటి దామోదర్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ టీవీ, సినీ నటి శ్రీమతి జ్యోతి రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఫిల్మ్ అండ్ టీవీ కొరియోగ్రాఫర్ డా. శ్రీకాంత్ గౌడ్, నిర్మల నృత్య నికేతన్ డైరెక్టర్ డా. నిర్మల విశ్వేశ్వరరావు, శివ పార్వతి నాట్య అకాడమీ వ్యవస్థాపకుడు, దర్శకుడు శ్రీ చెట్టి నాగేశ్వర్, ఎం.ఎ. ఆర్ట్స్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ శ్రీమతి షీలా రమణి, స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్, స్పందన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. నమని రవికుమార్ తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.నాట్య గురువు డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు సన్మానం కార్యక్రమంలోనాట్యగురువుగానిర్మల విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్నిర్మలావిశ్వేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్ గుప్తా, కె.వి. రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు ఆమెను సత్కరించి అభినందనలు తెలిపారు.కళలు, సంగీతం, నృత్యం వంటి భారతీయ సంప్రదాయ కళారూపాలను భావితరాలకు అందించడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. కళలను ప్రోత్సహిస్తూ గురువులను గౌరవించడం సమాజ బాధ్యతగా భావించాలని వారు అన్నారు.పలువురు కళా గురువులకు గుర్తింపుకార్యక్రమంలో సంగీత ఉపాధ్యాయులుగా చండీ ప్రసన్న కరంచేటి ( షణ్ముఖప్రియ సంగీత అకాడమీ, గుల్బర్గా), శ్రీమతి భారతి, కొండపల్లి నవ్య (సాయికి మ్యూజిక్ అకాడమీ) తదితరులు పాల్గొన్నారు.డ్యాన్స్ టీచర్లుగా మిస్ రెడ్డి బిల్లకంటి (కలరంజని డాన్స్ అకాడమీ), మిస్ ఏ. లలిత జ్యోతిర్మయి (సాంరా మ్యూజిక్ అకాడమీ), మిస్ ఐశ్వర్య (శ్రీదేవి గోవిందరాజు నాట్యాలయం), మిస్ వడ్డి జ్ఞానేశ్వరి (నాట్యేశ్వరి కళాక్షేత్ర & భారతి అకాడమీ), మిస్ వందన తోట, మిస్ నివేదిత పి.ఎస్. ఛత్ (నివేద్యం కేరళ క్లాసికల్ డాన్స్ అకాడమీ), యోగా--డ్యాన్స్ టీచర్ కె. పూర్ణ సాయి (ఎస్ఎస్‌డి యోగశాల & కళాక్షేత్ర) తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ రికార్డుల్లో నమోదుకార్యక్రమంలో పాల్గొన్న గురువులు, మాస్టర్స్ పేర్లను నిబంధనలు, షరతులకు లోబడి వివిధ ప్రపంచ రికార్డ్ సంస్థల రికార్డుల్లో నమోదు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్లాసికల్ మ్యూజిక్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, సంగీత--నృత్య మాస్టర్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, క్లాసికల్ డాన్స్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఆల్ ఆర్ట్‌ఫార్మ్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వంటి విభాగాల్లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి పాల్గొనేవారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి, కళారూపాల పరిరక్షణకు వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది.ఈ కార్యక్రమాన్ని జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ & గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలోనిర్వహించగా, సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. "యువతకు జయము.. రైతుకు జయము.. కళాకారునికి జయము" అనే సందేశంతో కళాకారులు, గురువులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నిర్వాహకులు వివరించారు.

## విద్యార్థుల సమస్యలపై గళమెత్తితే అరెస్టులా

### ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: లక్ష్మణ్ పవార్







**మిడ్జిల్, సెప్టెంబర్ 11: (లోకల్ గైడ్ ):** రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నిర్బంధ పాలన సాగిస్తున్నారని గిరిజన నాయకుడు లక్ష్మణ్ పవార్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిరసన తెలిపిన గిరిజన నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తే వారిని అణచివేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని, జీఓ 641ను వెంటనే రద్దు చేయాలని, తండాల భూములను కాపాడాలని, తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఒక్కో పంచాయతీకి రూ.5 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారంతో పాటు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే విద్యార్థుల పక్షాన గిరిజన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని లక్ష్మణ్ పవార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

### మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.. సీఐ మహేష్





**మిడ్జిల్, సెప్టెంబర్ 11(లోకల్ గైడ్ ):** మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సీఐ మహేష్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్ భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు, అత్యవసర లైట్లు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు భక్తుల రద్దీని నియంత్రించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల కారణంగా వాహనాలు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. లౌడ్‌స్పీకర్ల వినియోగంలో నిర్ణీత సమయాలు, శబ్ద పరిమితులను పాటించాలని, డీజేలకు అనుమతి లేదని సీఐ మహేష్ స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా మద్యం, మత్తు పదార్థాల వినియోగం, ప్రమాదకర ఆయుధాలు, బాణాసంచా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. యువత, నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులను పోలీసులు సూచించిన మార్గాల్లోనే నిర్వహించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఉత్సవాలను ఐక్యత, సోదరభావంతో నిర్వహించాలని సీఐ మహేష్ కోరారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మణ్ రాథోడ్, ఎస్ఐ శ్రీనివాసులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎడ్ల శంకర్, సర్పంచ్‌లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సర్కిల్, హైదర్‌గూడ 113వ డివిజన్

## కాంగ్రెస్ అధ్యక్షుడిగా సామ ఇంద్రపాల్ రెడ్డి నియామకం



**రాజేంద్రనగర్ ప్రతినిధి,(లోకల్ గైడ్)సెప్టెంబర్ 11 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ 113డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా (ఉప్పరపల్లి గ్రామం) సామ ఇంద్రపాల్ రెడ్డి నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఈ ప్రకటన చేయగా,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియామక ఉత్తర్వుల ప్రతిని (ఆర్డర్ కాపీ) ఆయనకు అందజేశారు. నూతనంగా ఎంపికైన సామ ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ..నా తరపున టీపీసీసీ , ముఖ్యమంత్రి కి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్ కి, రాష్ట్ర మదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి, ఫహీమ్ ఖురేషీ కి,అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, శ్రేయోభిలాషులకు అందరికీ ధన్యవాదాలు ఆయన తెలియజేసారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ డివిజన్ అధ్యక్షునిగా పార్టీ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఇంద్రపాల్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తాను లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.

## నల్గొండ నెగ్జా షోరూమ్ లో సరికొత్త బాలెనో ఘన ఆవిష్కరణ.



**నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్ :** నల్గొండలోని నెగ్జా (పవన్ మోటార్స్) షోరూమ్ లో ఎంతో ఆస క్తిగా ఎదురుచూస్తున్న "ది స్టన్నింగ్ న్యూ బాలెనో" కారును నేడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ అవి ష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మారుతి సుజుకి నుండి యోగేష్ గుప్తా - సి బి హెచ్ ( సౌత్ ఈస్ట్ జోన్ నెగ్జా , గణేష్ దత్తు ఆనంద్ - రీజనల్ మేనేజర్, నెగ్జా మరియు ప్రత్యేక అతిథిగా కె సతీష్ కుమార్ - చీఫ్ మేనేజర్, ఎస్బిఐ నల్గొండ పవన్ మోటార్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి టి ఎస్ ఎం ప్రతీక్ గుప్తా కంపెనీ సీఓ ఓ రవి రెడ్డి వీపీ ఎం రవీందర్ పాల్గొని, నూతన బాలెనో కారును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, "నెగ్జా అంటేనే స్టైల్, టెక్నాలజీ, సోఫిస్టికేషన్. ఈ కొత్త బాలెనోలో అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్, మెరుగైన ప్రదర్శన ఉన్నాయి. నల్గొండ వినియోగదారుల నుండి దీనికి అద్భుతమైన స్పందన వస్తుందని ఆశిస్తున్నాము" అని తెలిపారు. కొత్త బాలెనో డార్క్ బ్లూ / గ్రీన్ షేడ్ లో ఆకర్షణీయంగా ఉండి, చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకకు నెగ్జా సిబ్బంది, వినియోగదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతన బాలెనో టెస్ట్ డ్రైవ్ బుకింగ్స్ నెగ్జా నల్గొండ (పవన్ మోటార్స్) షోరూమ్ లో అందుబాటులో ఉన్నాయని షోరూం మేనేజర్ ఎండీ జానీ పాషా తెలిపారు.

## 72 వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'



**నారాయణపేట సెప్టెంబర్ 11:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 72వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. లయన్ పి డి జి హరినారయన్ భట్టాడ్ అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:6 .అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## రోడ్డు మరమ్మత్తుల పనులను చేపట్టండి

**బిఆర్ఎస్ నాయకులు ఆరోపణ**



**గండిపేట్, సెప్టెంబర్ 11 లోకల్ గైడ్:** కనీస రోడ్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం నార్సింగి సర్కిల్ మణికొండ జాగిర్ శ్రీ లక్ష్మీ నగర్ ప్రాంతంలో టీం ఫోర్ సంస్థ ల భవనా నిర్మాణాల నిర్మిస్తున్న నేపథ్యంలో పెద్ద పెద్ద భారీ వాహనాలతో రోడ్లన్నీ అధ్వానంగా మారి గుంతలు గుంతలు ఏర్పడడంతో వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నాయకులు సూచించారు. సంబంధిత అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందే లక్ష్మణరావు, సంగం శ్రీకాంత్, సుమనళిని , తదితరులు పాల్గొన్నారు.

## మంగంపల్లి ఆలయాల అభివృద్ధికి రూ.కోటి మంజూరు.

**సీ ఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...**



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 11:** పెద్ద మందడి మండలం మంగంపల్లి గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కోటి నిధులు మంజూరైన్నట్లు శు క్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తన రాజకీయ ప్రస్థానానికి తొలి అడుగు పడిన సొంత గ్రామం మంగంపల్లిని మరువకుండా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేస్తున్న కృషికి మరో గుర్తింపు లభించిందని గ్రామస్తులన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(ప్లానింగ్ (6) శాఖ ద్వారా ఎస్ డీ ఎఫ్ 2026--27 కింద జీ ఓ ఆర్ ఓ నెంబర్ 203, ) ఈ నెల 10న రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గర్వించదగ్గ విషయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలతో మమేకమై, గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ తొలి నుంచే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి అల్వాల గ్రామ సర్పంచ్‌గా తన తమ్ముడు ప్రభాకర్ రెడ్డి సతీమణి శ్రీలత సేవలందించడం జరిగిందన్నారు. అదే విధంగా మంగంపల్లి గ్రామ సర్పంచ్‌గా తన సతీమణి శారద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారని ఆయన చెప్పారు. అదే కాలంలో తాను మంగంపల్లి , వీరాయపల్లి, చిన్నమందడి గ్రామాలకు ఎంపీటీసీగా ఎన్నికై, పెద్దమందడి మండల ఎంపీపీగా అనంతరం వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని ఆయన చెప్పారు. దేవాలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## కార్మికుల సంక్షేమ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 :** కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్మించిన నూతన లేబర్ ఫెసిలిటేషన్ కేంద్ర భవనాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శుక్రవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్మిక సంక్షేమ సహాయ కేంద్రాన్ని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలు వర్చువల్ విధానంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్మించిన నూతన లేబర్ ఫెసిలిటేషన్ కేంద్ర భవనాన్ని జిల్లాలో ప్రారంభించుకోవడం జరిగిందని, పూర్తిస్థాయిలో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఆర్అండ్‌బీ అధికారుల సహకారంతో వివాదాలు లేని స్థలాన్ని ఎంపిక చేసి నాణ్యతతో నిర్మాణం పూర్తి చేశామన్నారు. ధాన్యం, పత్తి కొనుగోలు సీజన్లలో రాత్రింబవళ్లు శ్రమిస్తూ రైతులకు, యంత్రాంగానికి అండగా నిలుస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. భవన నిర్మాణం పూర్తికావడం మాత్రమే కాకుండా, దాని నిరంతర నిర్వహణ కీలకమని సూచించారు. అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో త్వరలోనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిత్యం సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రెడ్డి, అసిస్టెంట్ లేబర్ అధికారులు రాజలింగం, వినోద్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, కార్మిక సంఘం నాయకులు రాజు, కార్మికులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవాలపై ఆంక్షలు కాదు.. అన్ని పండుగలకు సమాన నిబంధనలు అమలు చేయాలి హిందూ పండుగలకే 30 యాక్ట్ ఎందుకు




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 (నిర్మల్):** సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై జరిగిన శాంతి కమిటీ సమావేశంలో వీ×వీ నాయకులు ఐజీలకు అనుమతి ఇవ్వకూడదని కోరడంపై దీజీూ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు.. హిందూ పండుగల విషయంలోనే ప్రత్యేకంగా శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం ఎందుకు? ఇతర మతాల పండుగలకు ఇదే విధమైన నిబంధనలు ఎందుకు వర్తించవు? అని దీజీూ ప్రశ్నిస్తోంది.అదేవిధంగా హిందూ పండుగలకే 30 యాక్ట్ వంటి ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారు? అని పోలీస్ శాఖను మేము ప్రశ్నిస్తున్నాం. పండుగలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకునేలా ప్రభుత్వం, పోలీస్ శాఖ సహకరించాలని, అనవసరమైన ఆంక్షలు విధించకుండా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాం.అదే విధంగా ఇతర వర్గాల ప్రార్థన మందిరాలలో 365 రోజులు రోజుకు 4 సార్లు మైకు పెట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలుగుతుంన్నా. ఏనాడు కూడా హిందువులు ప్రశ్నించలేదు.కావాలని వీ×వీ పార్టీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది..!!ముస్లిం సోదరులు ఆలోచన చేయాలనీ తెలియజేస్తున్నాం.. గణేష్ ఉత్సవాల సమయంలో ఎవరైనా కావాలని అల్లర్లు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తే, అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేస్తున్నాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరుతున్నాం. అన్ని పండుగలకు ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని, గణేష్ ఉత్సవాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకునే అవకాశం కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు గంజి రాజు, సూరజ్ నాయక్, శ్రీరామోజి నరేష్, అయిండ్ల సాత్విక్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కందుల హరీష్, బీజేపీ నాయకులు మేడిసేమ్మ రాజు, పొన్నం నారయణ గౌడ్, , గిల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట రైస్ మిల్లర్ల ధర్నా.

**బాయిల్డ్ రైస్ మాత్రమే తీసుకోవాలి.**

**బకాయిలు చెల్లించాలి.**

**బకాయి లేని మిల్లులను ఫిజికల్ వెరిఫికేషన్ ఆపాలి.**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.:** తెలంగాణ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధించడం మానుకోవాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముందు శాంతియుత మహా ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన రైస్ మిల్లర్లు వారి సహాయకులు న్యాయం చేయాలని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి నారాయణ జిల్లా కార్యదర్శి రేపాల భద్రాద్రి రాములు మాట్లాడుతూరైతుల నుంచి కొనుగోలు చేసి సేకరించిన ధాన్యం మిల్లింగ్ చేయడానికి మా అసోసియేషన్ పరిదిలో గల మిల్లుల వారికి కేటాయించిన ధాన్యం మిల్లింగ్ చేసి సిఎంఆర్ సీఎంఆర్ డెలివరీ చేసే విషయంలో ప్రభుత్వం వారు అవలంబిస్తున్న విధానాలకు మేము ఎదుర్కుంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించి ఇబ్బందులు కలగకుండా చేయాలి అన్నారు ప్యాడి ప్రక్రుమెంట్ సమయంలో ధాన్యం టెస్ట్ బిల్లింగ్ చేసిన తర్వాత సీఎంఆర్ శాతం నిర్ణయించాలని యాసంగి రవి క్రాఫ్ట్ సీజన్ లో సిఎంఆర్





బాయిల్డ్ రైస్ మాత్రమే డెలివరీ తీసుకోవాలని కోరారు.ఎన్నో సంవత్సరాలుగా మిల్లుల యందు ఉన్న పాత ఖాళీ బస్తాలు వాపసు తీసుకోవాలి లేదా పాత ఖాళీ బస్తాల ధర 10/-గా నిర్ణయించాలి మిల్లుల యందు ఉన్న స్క్రాప్ బస్తాల ధర 5/- గా నిర్ణయించాలని ప్రతి క్రాప్ సీజన్ లో పాడి ప్రో క్యుర్మెంట్ సమయంలో పి పి సి సెంటర్స్ వారికి ధాన్యం నింపడానికి ఉపయోగపడే విధంగా తయారు చేసిన ఖాళీ బస్తాల రిపేర్ మెయింటెనెన్స్ చార్జీలు చెల్లించాలని తదితర డిమాండ్ లు చేశారు. అనంతరం జేసీ కి వినతిపత్రం సమర్పించారు ఈ ధర్నా కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ జూలకంటి ఇంద్రారెడ్డి , గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి గ, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ,మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు గోళ్ళ రాంశేఖర్, జనరల్ సెక్రెటరీ బోగవెల్లి వెంకట రమణ చౌదరి (బాబీ) , జనరల్ సెక్రటరీ 2 పోలిశెట్టి ధనంజయ్య ,కోశాధికారి గందె రాము , నల్లగొండ సెంటర్ అధ్యక్షులు వీరుమల్ల శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ తేలుకుంట్ల శ్రీనివాస్ ,నెకరికల్ సెంటర్ అధ్యక్షులు కన్మంత రెడ్డి కేశవరెడ్డి , జనరల్ సెక్రటరీ తౌనుపునూరి వెంకటేశ్వర్లు , గౌరవ అధ్యక్షులు కొత్త విశ్వనాధం , దేవరకొండ సెంటర్ అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు , జనరల్ సెక్రటరీ శీల శ్రీనివాస్ , హాలియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ , రైస్ మిల్లర్స్ చిట్టిపోలు కరుణా సాగర్ , పందిరి శ్రీనివాస్ ,సముద్రాల అజయ్ కుమార్, ముప్పరపు శేఖర్ , పాంపాటి యాదగిరి పాల్గొనడం జరిగినది.

## ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాబోయే ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, ఇతర సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, కనీస మద్దతు ధర, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం గుర్తించిన సన్న రకం ధాన్యం వివరాలను పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేసి సంబంధిత కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఎటువంటి జాప్యం లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. డి ఆర్ డి ఓ సహకార శాఖలు సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన 16 మౌలిక సదుపాయాల ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో ముందస్తు సమన్వయం చేసుకొని, ప్రారంభంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన హమాలీలు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిబంధనలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్ తదితర అంశాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లయ్ స్వప్న, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహమ్మద్ రియజుద్దీన్, డి.సి.సి.ఓ సుధాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకపల్లిలో జనజాతర

**అమ్మవారునిబ్దర్శించుకుని తరించిన భక్తులు**

**మున్సిపల్ చైర్ పర్సన్ దంపతుల ప్రత్యేక పూజలు**





నారాయణపేట సెప్టెంబర్ 11:నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల చారిత్రక, ఆధ్యాత్మికంగా వెలసిల్లిన శ్రీశ్రీశ్రీ లోకాయ పల్లి లక్ష్మమ్మ జనజాతర జరిగింది. శ్రావణమాస ఉత్సవాలు జాతర మహో త్సవము పురస్కరించు కొని శుక్రవారం ఉదయం ఐదు గంటలకు అమ్మవారి కి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, అలంక రణ, మహా మంగళహారతి, మహా నైవేద్యం సమర్పించి, దర్శన సౌకర్యం ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ ఆలయ పూజ శ్రీ స్వామిశేఖర్ స్వామి అదే విధంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అధ్యక్షులు జి శశికాంత్యాదవ్ ,కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్ గౌడ్ భక్తులకు దర్శన సౌకర్యం కొరకు క్యూ లైన్ ల ఏర్పాటు, దేవాల యాల అలంకరణలు, పరిశుభ్రత, మంచినీటి సౌక ర్యాలు, అన్నప్రసాద కార్య క్రమాలు, రెడ్డప్పట్ల కార్య క్రమాలు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయ డం జరిగింది. అదేవిధంగా ఉదయం 8:00 గంటలకు ఆలయ కమిటీ అధ్యక్షులు జి శశికాంత్ యాదవ్ , గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ , నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ దంపతులు, వైస్ చైర్మన్ మంజుల రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి అన్నదాన సత్రంలో ప్రత్యేక పూజలు చేసే అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించ డం జరిగింది. అదేవిధంగా జాతర మహోత్సవం సందర్భంగా నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, మాధవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించా రు.ఎంతో చారిత్రిక ఆధ్యా త్మిక కేంద్రంగా వెలిసిన లోకపల్లి లక్ష్మమ్మ మాత దేవాలయం వరకు భక్తుల విశ్వాస ప్రగాఢ కోరిక మేరకు ఎమ్మెల్యే చే తప్పకుండా బిటి రోడ్డు నిర్మాణం చేసినట్లయితే భక్తులకు ఎంతో సౌకర్యవం తంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు వారిని కోరారు. శ్రావణమాసము



5 శుక్రవా రం లు నారాయణపేట గాయత్రి హాస్పిటల్ యాజ మాన్యం భక్తిశ్రద్ధలతో భక్తులకు మంచినీటి సౌక ర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పోలీస్ శాఖ వారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్కింగ్ స్థలంలో వాహనా లు నిలిపి భక్తులను అమ్మ వారి దర్శనార్థం క్యూ లైన్ లో పంపడం జరిగింది. వారికి కృతజ్ఞతలు తెలిపా రు. అమ్మవారి మహా అన్నప్రసాద కార్యక్రమానికి అమ్మవారి భక్తుడు గుండు మాల్ లక్ష్మారెడ్డి 10 క్వింటాల బియ్యం ఆలయ కమిటీ సభ్యులకు అందజే యడం జరిగింది. అట్టి బియ్యం ను అన్న ప్రసాద కార్యక్రమంలో సభ్యులు సద్వినియోగం చేయడం జరిగిందనీ తెలిపారు. భక్తులు వివిధ వస్తురూపే నా, మరి ధన రూపేనా ఆలయ కమిటీ సభ్యులకు సమర్పించి తమ భక్తిని చాటుకోవడం జరిగింది. అమ్మవారి మహిళా సేవా సమితి సభ్యులు దశనా ర్థం వచ్చే మహిళలకు అమ్మవారి రవికెలు కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇచ్చి సేవ చేయడం జరిగింది. జాతర మహోత్స వంలో రెట్టపట్ల కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. అమ్మవారి జాతర మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయుల సంఘటనలు జరగకుండా భక్తులు ప్రశాంతంగా దర్శిం చుకోవడం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నడం అమ్మవారి కృప వలన వర్షం పడడం భక్తులకు ఎంతో సంతోషం, ఆనందం కలగజేసిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు శశికాంత్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు.అనదరికిబ్కృతజ్ఞతలు తెలిపారు.

ఫోటో రైట్ అప్:7.విశేష అలంకారనలో అమ్మవారు,8.అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ దంపతులు,9.జాతరలో పాల్గొన్న మహిళలు

# పేదలపై నిర్లక్ష్యం.. హామీలు బేఖాతర్!

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

**--- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మాణిక్యారంలో గురువారం రాత్రి జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తయినా అనేక హామీలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం, ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచడం, రోజుకు రూ.400 కూలి వంటి హామీలు అమలు కాలేదన్నారు. పేద మహిళలకు నెలకు రూ.2,500, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సాయం, ఆసరా పింఛన్ల పెంపు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు తగ్గుతున్న నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. నిత్యావసర ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చౌకధరల దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని, అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోల బియ్యం పథకాన్ని కొనసాగించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత బిల్లులు వెంటనే చెల్లించి, రెండో విడతలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందించాలని, గ్రామాల్లో రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని కోరారు. దళిత, గిరిజన ఆవాస ప్రాంతాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు అవసరమైన నిధులు కేటా యించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను ఐక్యం చేసి ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో యనమనగండ్ల రవి, కేసగాని ఉపేందర్, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, చల్ల మల్లమ్మ, భూక్య రమేష్, పాయం వెంకన్న, షేక్ సైదులు, దాసరి మల్లయ్య, పాసిని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, పోతురాజు చంద్రరావు, రేమల్ల వీరస్వామి, కరపటి అరుణ, ఈసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# విజయ్ దేవరకొండ 'రణబాలి' టీజర్.. ఊచకోతలో ఓ ట్విస్ట్




విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యన్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'టాక్సీవాలా' మంచి హిట్ కొట్టింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి ఏకంగా బ్రిటీష్ కాలం నాటి పీరియాడిక్ కథతో వస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ నిర్మాణంలో రూపొందుతున్న సినిమా 'రణబాలి'. ఇక ఫస్ట్ లుక్ నుంచే క్యూరియాసిటి క్రియేట్ చేస్తున్న టీజర్ వచ్చేసింది. సీన్స్ చూస్తే విజయ్ తన లవర్ బాయ్ ఇమేజ్‌ను పూర్తిగా చెరిపేసుకుని, ఒక రా అండ్ రస్టిక్ వారియర్‌గా కనిపించి సర్ప్రైజ్ చేశారు. 1876-78 నాటి గ్రేట్ మద్రాస్ ప్రెసిడెన్సీ కరువు నేపథ్యంలో 80 లక్షల మంది భారతీయులు ఆకలితో చనిపోయిన దారుణమైన రోజులను టీజర్ ఆరంభంలో చూపించారు. అన్నపూర్ణ లాంటి దేశంలో గింజల కోసం ప్రజలు అల్లాడుతుంటే, బ్రిటీష్ పాలకులు చేసే అకృత్యాలు కంటతడి పెట్టించే ఎమోషన్‌ను క్రియేట్ చేశాయి. ఆకలి కేకలు, ఎండిపోయిన మట్టి నేలల విజువల్స్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా డిజైన్ చేశారు. ఈ అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్తిన యోధుడిగా 'సింగనమల బొబ్బిలి రణబాలి' పాత్రలో విజయ్ దేవరకొండ ఎంట్రీ ఇచ్చారు. ఒంటినిండా రక్తపు చారలు, చేతిలో పెద్ద కొడవలి పట్టుకుని గుర్రంపై వచ్చే షాట్స్, బ్రిటీష్ సైన్యంపై విరుచుకుపడే విధానం మాస్ ఆడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. రాయలసీమ యాసలో "నేను కాయలి కాసాండంగా ఒక్క మెతుకు కూడా పొలిమేర దాటదబ్బా" అంటూ విజయ్ చెప్పిన డైలాగ్ డెలివరీ ఇంటెన్స్‌గా కుదిరింది. విజువల్స్ పరంగా సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా, డస్టీ టోన్‌తో పీరియాడిక్ ఫీల్‌ను పర్ఫెక్ట్‌గా రీక్రియేట్ చేసింది. దానికి తోడు అజయ్ అతుల్ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాల్లోని ఆక్రోశాన్ని, ఎమోషన్‌ను



అమాంతం పెంచేసింది. హీరోయిన్ రష్మిక మందన్న ఒక భావోద్వేగ సన్నివేశంలో కనిపించి ఆకట్టుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ స్కేల్, రాహుల్ సాంకృత్యన్ విజన్ ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీగా హైలెట్ అయ్యాయి. గతంలో వచ్చిన రొటీన్ ఫార్ములా కాకుండా, చరిత్రలోని ఒక బలమైన విషాదాన్ని, దానిపై జరిగిన తిరుగుబాటును ఎంచుకోవడం ఈ ప్రాజెక్ట్‌కి అసలు బలం. విజయ్ తన కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని అత్యంత వయొలెంట్, పవర్‌ఫుల్ అవతారంలో మెప్పించారు.



# సంక్రాంతి నుంచి సమ్మర్ వరకు అందరికీ ఇబ్బందే!




ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం -ఫౌజీ- విడుదల తేదీపై ఓ ఆసక్తిర చర్చ సాగుతోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ తేదీ మారితే గనుక రాబోయే పెద్ద సినిమాల షెడ్యూళ్లు .. పండుగ సీజన్లపై దాని తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. -ఫౌజీ- డిసెంబర్ నుంచి వాయిదా పడితే దాని ప్రభావం మొదటగా పడేది సంక్రాంతి సీజన్‌పైనే. టాలీవుడ్‌లో సంక్రాంతి అనేది అత్యంత లాభదాయకమైన రేస్. ప్రభాస్ వంటి పాన్-ఇండియా స్టార్ సినిమా సంక్రాంతి బరిలోకి వస్తే? ఇతర పెద్ద సినిమాల విడుదల తేదీలు మారక తప్పదు. దీంతో 2027 సంక్రాంతి రేస్‌లో ఉండాలనుకున్న పలు క్రేజీ ప్రాజెక్ట్‌లు థియేటర్ల సర్దుబాటు కోసం ప్లాన్స్‌ను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మార్పుల ప్రభావం 2027 మార్చి నెలాఖరు వరకు కొనసాగే అవకాశాలున్నాయి. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ -స్పిరిట్-ను మార్చి 5న విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు. ఒకవేళ -ఫౌజీ- విడుదల ఆలస్యమైతే? ఆ ప్రభావం -స్పిరిట్- ప్రమోషన్లు , నిర్మాణ షెడ్యూళ్లపై పడి ఆ సినిమా విడుదల కూడా వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. ఒకే హీరో రెండు భారీ చిత్రాలు అతి తక్కువ వ్యవధిలో రావడం వ్యాపారపరంగా సాధ్యం కాదు కాబట్టి ఈ చిక్కులు తప్పవు. దీంతో పాటు 2027 సమ్మర్ రిలీజ్ ప్లాన్స్ కూడా పూర్తిగా డిస్టర్బ్ అయ్యే అవకాశం ఉంది. సాధారణంగా టాలీవుడ్ పెద్ద సినిమాలు వేసవి సెలవులను టార్గెట్ చేస్తూ డేట్లను ముందే లాక్ చేసుకుంటాయి.

# 100 కోట్లకు పైగా థియేట్రికల్ లాభాలు సాధించిన సినిమాలెన్ని?

తెలుగు పరిశ్రమ స్థాయి పాన్-ఇండియా రేంజ్‌కు పెరిగిన తర్వాత వందల కోట్ల వసూళ్లు సాధించడం సాధారణ విషయంగా మారింది. అయితే ఒక సినిమా బాక్సాఫీస్ వద్ద కేవలం 100 కోట్లు.. 200 కోట్లు గ్రాస్ వసూలు చేయడం వేరు.. థియేట్రికల్ హక్కుల కొనుగోలు వ్యయం పోను బిజినెస్ పరంగా డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు ఏకంగా 100 కోట్లకు పైగా నికర లాభాలు అందించడం వేరు. టాలీవుడ్ చరిత్రలోనే కేవలం థియేట్రికల్ రన్ ద్వారానే 100 కోట్ల ప్రాఫిట్ మార్కును అందుకున్న సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. ఆ అరుదైన ఫీట్ సాధించిన ఎనిమిది చిత్రాలున్నాయి. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచినవి రాజమౌళి దృశ్యకావ్యాలు -బాహుబలి: ది బిగినింగ్-, -బాహుబలి: ది కన్క్లూజన్-, -'ఆర్ఆర్ఆర్-. -బాహుబలి 1- తెలుగు సినిమా బాక్సాఫీస్ హద్దులను పూర్తిగా చెరిపేసి నిర్మాతలకు, కొను గోలుదారులకు భారీ లాభాలను తెచ్చిపెట్టింది. ఇక -బాహుబలి 2- ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు వందల కోట్ల ప్రాఫిట్స్ అందించింది. అదే బాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో రాజమౌళి తెరకెక్కించిన -ఆర్ఆర్ఆర్- కూడా థియేట్రికల్ రన్‌లోనే డిస్ట్రిబ్యూషన్ వర్గాలకు భారీ నికర లాభాలను అందించిన ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన -పుష్ప 2: ది రూల్-, ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన -కల్కి 2898 ఏఐ- చిత్రాలు పాన్-ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించాయి. ఈ రెండూ భారీ బడ్జెట్ - అత్యధిక థియేట్రికల్ బిజినెస్ జరుపుకున్నా? ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనంతో 100 కోట్లకు పైగా నికర లాభాలను అందించి సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. పరిమిత బడ్జెట్‌తో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన -హనుమాన్- కూడా ఈ జాబితాలో ఉంది. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 300 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. తక్కువ ధరకు థియేట్రికల్ రైట్స్ అమ్ముడవడంతో డిస్ట్రిబ్యూటర్లకు పెట్టుబడిపై కొన్ని రెట్ల లాభం తెచ్చిపెట్టి 100 కోట్ల ప్రాఫిట్ క్లబ్‌లో చేరిన అసాధారణ చిత్రంగా నిలిచింది. అలాగే విక్టరీ వెంకటేష్- అనిల్ రావిపూడి కలయికలో రిలీజ్ అయిన -సంక్రాంతికి వస్తున్నాం- చిత్రం కూడా థియేట్రికల్ రన్‌లో ఈ మైలురాయిని చేరుకుంది. పండుగ రేస్‌లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 250 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించి కొనుగోలుదారులందరికీ 100 కోట్లకు పైగా నికర లాభాలను అందించి వెంకటేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ప్రాఫిటబుల్ సినిమాగా రికార్డు సృష్టించింది. ఇటీవల మాస్ మహారాజా రవితేజ- శివ నిర్వాణ కాంబినేషన్‌లో రిలీజ్ అయి సరికొత్త చరిత్ర సృష్టించిన -ఇరుముడి- చిత్రం కూడా అరుదైన జాబితాలో చేరింది. తక్కువ బడ్జెట్...బిజినెస్ రేంజ్ లో రిలీజ్ అయిన -ఇరుముడి- 200 కోట్లకు పైగా గ్రాస్ సాధించి కొనుగోలుదారులకు ఊహించని రీతిలో 100 కోట్లకు పైగా నికర లాభాలను అందించింది. ఇలా ఎనిమిది చిత్రాలు తెలుగు పరిశ్రమ స్థాయిని, బిజినెస్ పొటెన్షియల్‌ను చాటి చెప్పాయి.




# గ్లామర్ వెనుక అసలైన కష్టం.. తెర వెనుక ఫ్యాక్ట్ బయటపెట్టిన రాశి సింగ్ !

చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తిని పెంచుకున్న ప్రముఖ బ్యూటీ రాశి సింగ్ కి.. 14 ఏళ్ల వయసులోనే ఒక కమర్షియల్ యాడ్ లో అవకాశం వచ్చినా. వ్యక్తిగత కారణాల వల్ల వదులుకుంది. చదువు పూర్తి చేసుకున్న ఈమె తొలిసారి ఇండిగో ఎయిర్ లైన్స్ లో ఎయిర్ హోస్టెస్ గా కెరియర్ ప్రారంభించింది. ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉన్న సమయంలోనే 2019లో జెమ్ అనే తెలుగు చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పోస్టర్, ప్రసన్న వదనం, బ్లైండ్ స్పాట్ , సంతాన ప్రాప్తిరస్తు, ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా ఈమెకు అనుకునేంత స్థాయిలో గుర్తింపును అందివ్వలేదు.



## రంభాషీగా రాశి సింగ్..

కానీ రీసెంట్గా అల్లరి నరేష్ హీరోగా వచ్చిన రంభ ఊర్వశి మేనక చిత్రంలో రంభ పాత్రతో అందరి దృష్టిని తన వైపు తిప్పుకుంది రాశి సింగ్. ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోకపోయినా.. ఇందులో ఆమె నటన అందరి దృష్టిని ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆమె గ్లామర్ కుర్రకారుకు మంచి ట్రీట్ ఇచ్చింది. అంతేకాదు రంభ పాత్రకు సంబంధించిన గ్లామర్ లుక్ ను ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచేసింది. సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోయినా రంభ పాత్రలో రాశి సింగ్ మాత్రం మంచి పేరు దక్కించుకుంది.

## గ్లామర్ వెనుక అసలైన కష్టం..

ముఖ్యంగా ఈ సినిమాలో రంభ పాత్రతో గ్లామర్ హంగులతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఇంత అందంగా కనిపించడం వెనుక తాను పడ్డ కష్టాన్ని అభిమానులతో ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. గ్లామర్ వెనుక తాను పడ్డ కష్టం ఇదే అంటూ ఆ ఫోటోలను క్యాప్షన్ కూడా జోడించింది. రాశి సింగ్ ఈ ఫోటోలను షేర్ చేస్తూ.." మీరు తెరపై చూసేది అందం, ఆకర్షణ మాత్రమే. కానీ దానిని నిలబెట్టుకోవడానికి పడే కష్టం మీకు కనిపించదు. సరైన ఆహారం తీసుకోవడం, నా శరీరాన్ని, చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం.. ఫిట్గా ఉండడం, చల్లని రాత్రులలో, అర్ధరాత్రి వేళల్లో షూటింగ్ చేయడం, ఒళ్ళు నొప్పులు భరించడం.. అయినా కూడా ప్రదర్శన ఇవ్వడానికి తగినంత శక్తిని కలిగి ఉండడం.. అలాగే నన్ను రంభాషి అని పిలిచిన వాళ్లందరూ గెలిచారు. నేను ఆ పేరు నే ఉంచుకుంటాను. ఈ లుక్కును, నన్ను హ్యాండిల్ చేసిన నా టీం కి ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ తెర వెనుక ఆ పాత్ర కోసం ఆమె పడ్డ కష్టాన్ని అభిమానులతో పంచుకుంది.

## తెర వెనుక కష్టాలను పంచుకున్న రాశి సింగ్..



ముఖ్యంగా రంభ పాత్ర కోసం ఆమె రెడీ అవుతున్న ఫోటోలను అలాగే నిప్పులతో చేతులను కాచుకుంటున్నట్టు ఇలా కొన్ని ఫోటోలను ఆమె షేర్ చేశారు . ఏదేమైనా సెలబ్రిటీలు మనకు వినోదాన్ని పంచుతున్నారు అంటే.. తెర వెనుక వారు పడే కష్టం ఎలా ఉంటుందో చెప్పడం వర్ణనాతీతం. ప్రస్తుతం రాశి సింగ్ షేర్ చేసిన ఫోటోలు, పంచుకున్న క్యాప్షన్ అభిమానులలో, నెటిజన్స్ లో సెలబ్రిటీస్ పై మరింత గౌరవాన్ని పెంచుతున్నాయి.

# ఇప్పుడు టి20 శైలికి మారిపోతా!

## హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ వ్యాఖ్య

## అఫ్గాన్‌తో సిరీస్‌కు సిద్ధమన్న హైదరాబాదీ

చెన్నై: దులీప్ ట్రోఫీలో సౌత్‌జోన్ కెప్టెన్‌గా రెండు మ్యాచ్‌లు ఆడిన ఠాకూర్ తిలక్ వర్మ మూడు ఇన్నింగ్స్‌లలో వరుసగా 116 నాటౌట్, 51 నాటౌట్, 99 పరుగులు (మొత్తం 266) చేశాడు. టి20 స్పెషలిస్ట్‌గానే ప్రస్తుతం భారత జట్టులో ఉన్న తిలక్... ఫస్ట్ క్లాస్ ఆట శైలికి తగినట్లుగా తన బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. దులీప్ ట్రోఫీ సెమీస్, ఫైనల్ మ్యాచ్ కలిపి 461 బంతులు ఎదుర్కొన్న అతను... ఫైనల్ మ్యాచ్‌లో పరిస్థితికి అనుగుణంగా ఆడుతూ ఒకదశలో వరుసగా 63 బంతులపాటు బౌండరీ కొట్టకుండా నియంత్రణ కూడా ప్రదర్శించాడు. దీనికి ముందు భారత 'ఎ' జట్టుకు కూడా తిలక్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. 'నా వ్యక్తిగత ఫామ్ చాలా బాగుంది. ఈ ప్రదర్శనతో నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోనూ నా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చానని భావిస్తున్నా. ఈ మ్యాచ్‌లో కాస్త ముందుగానే దూకుడు ప్రదర్శించగలిగేవాడిని. కానీ పరిస్థితులకు, జట్టు అవసరాలకు తగినట్లు ఆడటమే ముఖ్యం. నాతో పాటు అవతలి ఎండ్‌లో మరో బ్యాటర్ నిలిస్తే సెషన్లవారీగా ఆడుతూ డ్రా కోసం ప్రయత్నించేవాడిని. కానీ వరుసగా వికెట్లు కోల్పోవడం ఈస్ట్‌కు మేలు చేసుంది. భారత 'ఎ' జట్టుకు, ఇప్పుడు సౌత్‌జోన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం వల్ల ఇతర యువ ఆటగాళ్ల నుంచి ఎంతో నేర్చుకునే అవకాశం లభించింది. సారథిగా నేను ఎదుగుతున్నాననే భావన కలిగింది. కొన్ని సార్లు పరిస్థితులు మనకు అనుకూలంగా లేనప్పుడే కెప్టెన్‌గా నా బాధ్యత మరింత పెరుగుతుంది' అని తిలక్ అభిప్రాయపడ్డాడు. ఈ నెల 13 నుంచి అఫ్గానిస్తాన్‌తో జరిగే టి20 సిరీస్‌లో భారత జట్టును గెలిపించడంపైనే ప్రస్తుతం దృష్టి పెట్టినట్లు తిలక్ వెల్లడించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుంచి ఒక్కసారిగా టి20లకు మారడం తనకు కష్టమేమీ కాదని, సిరీస్‌కు సిద్ధంగా ఉన్నానని అతను చెప్పాడు. 'ఇప్పుడు నా బ్యాటింగ్ గేర్లు మార్చి దూకుడు ప్రదర్శిస్తా. నా ఆటపై నాకు చాలా నమ్మకం ఉంది. ఇప్పుడు అఫ్గానిస్తాన్‌తో సిరీస్ గెలవడమే లక్ష్యం. ఎరుపు రంగు బంతి మ్యాచ్ నుంచి



టి20లకు మారడం అంత సులువు కాదు. అయితే సిరీస్‌కు ముందు ప్రాక్టీస్ కోసం నాకు రెండు రోజుల సమయం లభిస్తోంది. నా ఆట శైలిని మార్చుకునేందుకు ఇది సరిపోతుంది' అని తిలక్ వ్యాఖ్యానించాడు. భారత్ తరఫున ఇప్పటి వరకు 64 టి20 మ్యాచ్‌లు ఆడిన తిలక్ 145.18 స్ట్రయిక్‌రేట్‌తో 1645 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతను మరో 5 వన్డేల్లో కూడా బరిలోకి దిగాడు.

## విజయ్‌పై టీటీవీ దినకరన్ సంచలన వ్యాఖ్యలు



చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో 'దవడ' వివాదం ఇంకా సద్దుమణగలేదు. ఎంకే స్టాలిన్ దవడ గాయాన్ని సీఎం విజయ్ ఎగతాళి చేశారంటూ రచ్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ సినిమాల్లోనే హీరో.. నిజ జీవితంలో పెద్ద విలన్" అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నేతల కంటే తీవ్రంగా స్పందించిన దినకరన్.. విజయ్‌ను స్వార్థపరుడిగా అభివర్ణించారు. తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలి చేస్తారంటూ మండిపడ్డారు. విజయ్ పార్టీ టీవీకే అధికారంలో వచ్చిన తర్వాత తమిళనాడు రాజకీయ వాతావరణం వ్యక్తిగత విమర్శలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రతిపక్షాలు, ముఖ్యంగా ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్.. నటి త్రిషతో విజయ్‌కు ఉన్న సంబంధాన్ని అడ్డం పెట్టుకుని ఆయన్ని కార్నర్ చేయడానికి ప్రయత్నించగా.. ముఖ్యమంత్రి మాత్రం డీఎంకే చీఫ్‌కు 1976లో జైలు శిక్ష అనుభవిస్తున్న సమయంలో తగిలిన దవడ గాయాన్ని ఎగతాళి చేశారనే ఆరోపణలు వచ్చాయి. సెప్టెంబర్ 7న తమిళనాడు అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష డీఎంకే అవినీతిపై ఆయన విమర్శలు గుప్పిస్తూ ఇచ్చిన బాడీ లాంగ్వేజ్ సైగ.. రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేగింది. అసెంబ్లీ సమావేశంలో డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ గతంలో ఎమర్జెన్సీ కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, నిర్బంధం గురించి ప్రస్తావిస్తున్న సమయంలో విజయ్ తన దవడను తాకుతూ ఒక రకమైన సైగ చేశారు. విజయ్ చేసిన ఈ బాడీ లాంగ్వేజ్ సైగ.. ఎమర్జెన్సీ (1975–77) కాలంలో 'మీసా' చట్టం కింద అరెస్టై, పోలీస్ కస్టడీలో దాడికి గురై దవడ గాయపడిన ఎంకే స్టాలిన్‌ను అపహాస్యం చేసేలా ఉందని డీఎంకే పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయ్‌పై విమర్శలు గుప్పించిన ఎంకే స్టాలిన్.. అదే సమయంలో తన దవడకు గాయం ఎలా జరిగిందో వివరించారు. 1975–77 మధ్య అమలైన ఎమర్జెన్సీ సమయంలో కరుణానిధి నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం రద్దయిన తర్వాత 1976లో తాను అరెస్టయిన విషయాన్ని స్టాలిన్ గుర్తుచేసుకున్నారు. జైలులో మేము ఎన్నో రకాల వేధింపులు ఎదుర్కొన్నాం. మమ్మల్ని కుష్ఠ రోగులతో కలిసి ఉంచారు. పది మందిని ఒక చిన్న గదిలో బంధించారు. ఆ గదిలో ఒకే ఒక మూత్రశాల ఉండేది. చుట్టూ దుర్వాసన ఉన్నప్పటికీ అక్కడే నిద్రించాల్సి వచ్చేదంటూ స్టాలిన్ తెలిపారు. పోలీసులు రాత్రిళ్లు మమ్మల్ని నిద్రపోనివ్వలేదు. లాఠీలతో కొట్టేవారు. జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలతో కూడా మమ్మల్ని కొట్టించారు. నాతో పాటు జైలులో ఉన్న ఎంపీ చిట్టిబాబు అక్కడే మరణించారు. ఆ దాడిలో నా దవడ ఎముక విరిగింది" అని చెప్పారు. విజయ్ తాను ఆ హావభావం చేయలేదన్న వివరణను స్టాలిన్ తోసిపుచ్చారు.

### స్పేస్ పరిశోధనల్లో భారత్‌తో చేతులు కలపండి..

## ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ : అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని, భవిష్యత్ పరిశోధనల్లో భారత్‌కు సహ ప్రయాణికులుగా మారాలని ఫ్రాన్స్,ఇతర దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ అంతరిక్ష సదస్సును (ఇంటర్నేషనల్ స్పేస్ సమ్మిట్) ఉద్దేశించి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. భూమిపై మానవ జీవితానికి అంతరిక్షం ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ఈ సదస్సులో పాల్గొనడం సంతోషంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తిని ప్రేరేపిస్తోందని, నేడు అది వాతావరణం, వ్యవసాయం, సముద్రాలు, సమాజాల అభివృద్ధిని ప్రభావితం చేస్తోందని తెలిపారు. అంతరిక్ష కక్ష్యలు రద్దీగా మారుతున్న తరుణంలో.. ఘర్షణల కంటే సహకారానికి, స్వల్పకాలిక లాభాల కంటే సుస్థిరతకు, మినహాయింపుల కంటే సమ్మిళిత విధానానికి మన ఎంపికలు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని స్పష్టం చేశారు. 1960ల నుంచి భారత్, ఫ్రాన్స్‌లు అంతరిక్ష రంగంలో నమ్మకమైన భాగస్వాములుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. తక్కువ ఖర్చుతో అత్యుత్తమ సాంకేతికతను అందించడంలో ఇస్రో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందని ప్రశంసించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 430కి పైగా ఉపగ్రహాలను భారతీయ రాకెట్లు అంతరిక్షంలోకి విజయవంతంగా చేరవేశాయని తెలిపారు. రైతులు, మత్స్యకారులకు సహాయం చేయడం నుంచి వాతావరణ అంచనాలు, విపత్తు నిర్వహణ, నావిగేషన్ వరకు ఇస్రో సాంకేతికతలు కేవలం భారత్‌కే కాకుండా ప్రపంచానికి ఉపయోగపడుతున్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ చట్టాలు, చర్చలు, సహకారంతో సురక్షితమైన, శాంతియుతమైన, సుస్థిరమైన అంతరిక్ష రంగాన్ని రూపొందించడానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## ప్రారంభోత్సవానికి రాను, సిగ్గుపడుతున్నా: గడ్కరీ ధ్వజం



ముంబై– గోవా హైవే విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండటంపై కేంద్ర రహదారి రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల ఆలస్యంపై ఇక ఎంతమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనుల్లో విపరీతమైన ఆలస్యం జరగడం పట్ల సిగ్గుపడుతున్నానని, అందుకే ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తాను హాజరుకాబోవడం లేదని ఆయన కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. గోవాలోని పనాజీ సమీపంలోని పోర్వోరిమ్ వద్ద ఆరు లేన్ల ఎలివేటెడ్ రోడ్డు కారిడార్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు తన హెచ్చరికలను కార్యరూపంలోకి తెచ్చేందుకు, గడ్కరీ అక్టోబర్‌లో ముంబై నుండి గోవా వరకు రోడ్డు మార్గంలో ప్రయాణించి ఈ హైవే పనుల పూర్తి పొడవును స్వయంగా తనిఖీ చేయనున్నట్లు ప్రకటించారు. ఆలస్యానికి, నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. తన శాఖకు ఏడు ప్రపంచ రికార్డులు ఉన్నాయి కానీ ఇపుడు ఒకే సంవత్సరంలో అత్యధిక సంఖ్యలో కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం, అధికారులను సస్పెండ్ చేయడంలో సరికొత్త రికార్డు సృష్టించాలనుకుంటున్నానంటూ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. అదే సమయంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో జాప్యాలకు, నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని గడ్కరీ తెలిపారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు మహారాష్ట్రలోని తీరప్రాంత కొంకణ్ గుండా వెళుతుంది. భూసేకరణ వివాదాలు, న్యాయపరమైన చిక్కులు, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడం, అటవీ శాఖ అనుమతులు లభించడంలో ఆలస్యం కావడం వంటి అంశాలు పనుల పురోగతిని దెబ్బతీశాయని గడ్కరీ వివరించారు. ప్రస్తుతం అటవీ శాఖ అనుమతుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గడ్కరీ వివరాల ప్రకారం ఈ హైవే పనులు ప్రస్తుతం సుమారు 93–94 శాతం పూర్తయ్యాయి. గణేష్ ఉత్సవాలకు ముందే సుమారు 90–95 శాతం పనులు పూర్తయ్యాయని మహారాష్ట్ర అధికారులు అంచనా వేశారు. అలాగే చిప్లున్ బైపాస్ వర్షాకాలం తర్వాత ప్రారంభమవుతుందని, మంగావ్ బైపాస్ పనులు జనవరి 2027 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు ఉన్నాయని అంచనా. ఇటీవలి నివేదికల ప్రకారం, ముంబై–గోవా హైవే ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 16,000 కోట్లు ఖర్చు చేశారు. కాగా ముంబై–గోవా హైవే విస్తరణ ప్రాజెక్ట్ దాదాపు 15 ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. పాత రెండు లేన్ల హైవేను నాలుగు లేన్లుగా మార్చడం ద్వారా ముంబై – గోవా మధ్య ప్రయాణ సమయాన్ని దాదాపు 12 గంటల నుండి ఆరు గంటలకు తగ్గించే లక్ష్యంతో 2011లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్ట్ మొదట 2016 నాటికి పూర్తవుతుందని భావించినప్పటికీ, ఇంకా అసంపూర్తిగానే ఉంది.

# సూర్యుడికి అద్దం పట్టాల్సిందేనా!

### ముంచుకొస్తున్న భూతాపోన్నతి ప్రభావం
### లక్ష్యాలకు మించి పెరగనున్న ఉష్ణోగ్రతలు
### సౌర వికిరణ మార్గమే శరణ్యం
### దేశాల మధ్య కుదరని ఏకాభిప్రాయం



భూమికి ముప్పు తప్పేట్టు లేదు... భూతాపోన్నతికి పగ్గాలేసే లక్ష్యం గురి తప్పుతోంది! సగటు ఉష్ణోగ్రతలు 1.8 డిగ్రీ సెల్సియస్ వరకూ పెరగడం ఖాయమవుతోంది.

మరి... తరుణోపాయం

భూతాపోన్నతి ప్రభావాలను తట్టుకునేందుకు ప్రపంచం సగటు ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీ సెల్సియస్‌కే పరిమితం చేయాలన్న లక్ష్యం నెరవేరే అవకాశాల్లేవు. ఫలితంగా ఈ శతాబ్దం అంతానికి భూమిపై అకాల వర్షాలు, వరదలు, విపరీతమైన వేడి కారణంగా మనిషి బతికే పరిస్థితులు ఉండవన్న శాస్త్రవేత్తల హెచ్చరికలు నిజమవడం తథ్యమన్న అంచనాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంకో రెండు నెలల్లో టర్కీలో వాతావరణ మార్పులపై ఐరాస సదస్సు ఏం చేయబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. భూతాపోన్నతిని తగ్గించేందుకు కర్బన ఉద్గారాలను తగ్గించడం ఒక్కటే మేలైన మార్గం అని అనుకునేవారు. వాతావరణ మార్పులకు తగ్గట్టుగా మనం మారడం, భూతాపోన్నతికి అనుగుణంగా సర్దుకుపోవడాన్ని ఓడిపోవడంగా భావించేవారు. అయితే ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. వాతావరణ మార్పులను అడ్డుకోవడంలో ప్రపంచదేశాలన్నీ విఫలం కావడంతో ఇప్పుడు క్లైమేట్ అడాప్టేషన్ (వాతావరణానికి తగ్గట్టుగా మనం మారడం) అత్యవసరమైన విధానంగా మారిపోయింది. ఫలితంగా ఒకప్పుడు వివాదాస్పదమైన సౌర వికిరణ మార్పు పద్ధతికి ప్రాచుర్యం పెరుగుతోంది.

### సౌర వికిరణ మార్పు అంటే?

సౌర వికిరణ మార్పు లేదా సోలార్ రేడియేషన్ మాడిఫికేషన్ (ఎస్ఆర్ఎం) అంటే సూర్యకాంతిలో కొంత భాగాన్ని మళ్లీ అంతరిక్షంలోకి పంపించడం అన్నమాట. సింపుల్‌గా చెప్పాలంటే సూర్యుడికి అద్దం పట్టడం. అయితే ఇందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, భారీ ఏర్పాట్లు అవసరం. భూమిపై పడుతున్న సూర్యరశి?మలో కనీసం ఒక శాతాన్ని ఇలా వెనక్కు పంపించగలిగితే కర్బన ఉద్గారాల ద్వారా వాతావరణంలోకి చేరిన విషవాయువుల ప్రభావాన్ని తగ్గించవచ్చునని సగటు ఉష్ణోగ్రతలను గణనీయంగా తగ్గించవచ్చునని అంచనా. నేలపై లేదంటే అంతరిక్షంలో భారీసైజున్న అద్దాలు ఏర్పాటు చేసి సూర్యుడి నుంచి పడే కాంతి మళ్లీ అంతరిక్షంలోకి చేరేలా చేయాలని ఆలోచించారు. అలాగే అప్పుడప్పుడూ రసాయన కణాలు చల్లడం ద్వారా మేఘాలు మరింత సౌర రేడియోధార్మికతను వెనక్కు పంపించగలమని అంచనాలున్నాయి. అగ్ని?నపర్వతాలు బద్ధలైనప్పుడు వెలువడే పొగ ఆకాశాన్ని కమ్మేసి చాలాకాలంపాటు సూర్యరశ్మి కిందపడకుండా చేస్తున్నట్లు అన్నమాట.

### ఇదీ వివాదం...

ఎస్ఆర్ఎం వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది కానీ.. కర్బన ఉద్గారాలను తగ్గించదు. పైగా పర్యావరణ వ్యవస్థలపై దీని ప్రభావం ఏమిటన్నది స్పష్టంగా తెలియదు. ఎలాగూ ఇది ఉందన్న సాకుతో పరిశ్రమలు, ప్రభుత్వాలు వాతావరణంలోకి చేరుతున్న విష వాయువులను తగ్గించడంపై దృష్టి పెట్టవన్నది మరో ఆందోళన. ఎస్ఆర్ఎం పద్ధతిని ఒకసారి వాడి... ఉష్ణోగ్రతలు తగ్గాయి కాబట్టి నిలిపేద్దామనుకుంటే అది కూడా ప్రమాదానికి కారణమయ్యే అవకాశం ఉంది. ఈ 'టెర్మినేషన్ షాక్'వల్ల భూమి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంటుంది. 2023 నుంచి సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే కొత్త ఇంధన నిబంధనలు అమల్లోకి వచి?చన తర్వాత ఉష్ణోగ్రతలు వేగంగా పెరగడం ఈ టెర్మినేషన్ షాక్‌ను ధ్రువీకరిస్తున్నాయి. మరోవైపు ఎస్ఆర్ఎం పద్ధతిపై ఇప్పటివరకూ స్పష్టమైన విధానం, మార్గదర్శకాలు, నియంత్రణ వ్యవస్థలు లేవు. ఈ నేపథ్యంలో దీన్ని కర్బన ఉద్గారాల తగ్గింపునకు ప్రత్యామ్నాయంగా కాకుండా.. ఎమర్జెన్సీ ఏర్పాటుగా మాత్రమే చూడాలని కొంతమంది నిపుణులు సూచిస్తున్నారు. 2024లో స్విట్జర్లాండ్ ఎస్ఆర్ఎంపై ఒక ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించగా పలు దేశాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. జపాన్, సౌదీ అరేబియా వంటి దేశాలు మద్దతివ్వగా, పసిఫిక్, ఆఫ్రికా దేశాలు వ్యతిరేకించాయి. అమెరికాలో అధ్యక్షుడు ట్రంప్‌సహా కొందరు రిపబ్లికన్లు వాతావరణ మార్పులనే కొట్టిపారేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టర్కీలో జరగబోయే వాతావరణ మార్పుల సదస్సు ఎస్ఆర్ఎంపై ఏదైనా నిర్ణయం తీసుకుంటుందా? అన్నది ఆసక్తికరమైన విషయంగా మారింది.

# పిల్లలు ఏఐ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు!



ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటున్నది స్కూల్ పిల్లలే. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, పిల్లలు పెద్దల కంటే మూడు రెట్లు వేగంగా కృత్రిమ మేధ సాంకేతికతలను స్వీకరిస్తున్నారు. లక్షలాది మంది పిల్లలు హోంవర్క్ చేయడానికి చాట్‌బాట్‌ల సహాయం తీసుకుంటున్నారు. కౌమారదశలో ఉన్న వారు స్కూల్ ప్రాజెక్టులు చేయడానికి మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితానికి కూడా ఏఐని అనుసంధానం చేస్తున్నారని ఇటీవలి ప్రపంచ స్థాయి గణాంకాలు చూపిస్తున్నాయి. ' లక్షలాదిమంది పిల్లలు తమ సందేహాలు తీర్చుకోవడానికి ఏఐ మీద ఆధారపడుతున్నారు. బాల్యంలో కలిగే సందేహాలు ఒక ఎత్తయితే, కౌమారంలోకి అడుగుపెట్టినప్పుడు అనేక సందేహాలు వేధిస్తుంటాయి. పెద్ద వాళ్ల దగ్గర వ్యక్తం చేయడానికి సంకోచించే సందేహాల నివృత్తి కోసం ఏఐని ఆశ్రయిస్తున్నారు. వ్యక్తిగత ఆందోళనల నుంచి బయటపడడానికి మార్గాలను చూపించమని కోరుతున్నారు. సంక్షోభం నుంచి గట్టెక్కడానికి కూడా చాట్‌బాట్‌లనే ఎంచుకుంటున్నారు. ' యూనిసెఫ్ కొన్ని దేశాల్లో ఏఐ వినియోగం మీద సర్వే నిర్వహించింది. ఈ ఏడాది జూన్‌లో విడుదల చేసిన ఆ నివేదిక ప్రకారం 'పిల్లలు పెద్దవాళ్ల కంటే మూడురెట్లు ఎక్కువ వేగంతో కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుంటున్నారు. 20 మిలియన్లకు పైగా పిల్లలు ఏఐని ఉపయోగిస్తుండగా, వారిలో 13 మిలియన్ల మంది పాఠశాల పని కోసం, 2 మిలియన్ల మంది జీవిత సలహాల కోసం వాడుతున్నారు. ' కెనడా 2026 అధ్యయనం ప్రకారం పిల్లల్లో ఐదుగురిలో ఒకరు ఏఐ నుంచి ఎమోషనల్ సపోర్టు తీసుకుంటున్నారు. ముఖ్యంగా న్యూక్లియర్ కుటుంబాల్లో సింగిల్ చైల్డ్ ఒంటరితనం కారణంగా ఏఐని ఫ్రెండ్‌గా మార్చుకుంటున్నారు. ' కామన్‌సెన్స్ మీడియా, ప్యూ రీసెర్చ్ సెంటర్‌ల సర్వేల నివేదిక ప్రకారం 64 నుంచి 70 శాతం టీనేజర్లు సమాచారం వెతకడానికి, మేధోమథనం చేయడానికి, హోమ్‌వర్క్ చేయడానికి ఏఐ చాట్‌బాట్‌లను వాడుతున్నారు.

### ప్రమాదాలూ ఉన్నాయి!

' కాగ్నిటివ్ ఆఫ్లోడింగ్: ఏఐ షార్ట్‌కట్‌లపై ఎక్కువగా ఆధారపడటం వలన జ్ఞానం మెదడు పొరల్లో దీర్ఘకాలం నిక్షిప్తం కాలేదు. ఏకాగ్రతతో అభ్యసించడం ద్వారా మెదడు అభివృద్ధి చెందుతుంది. ఏఐ ఈ ప్రక్రియకు ఆటంకం.

' ఓఈసీడీ (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) వంటి విద్యా నివేదికలు మితిమీరిన ఏఐ వాడకం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రోజువారీ పాఠ్యాంశాల అభ్యాసంలో ఏఐని వాడడం వల్ల పరీక్షల్లో మార్కులు తగ్గడం, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యాలు క్షీణించడం వంటి ప్రమాదాలను హెచ్చరిస్తున్నాయి.

' ఏఐ గొప్ప ట్యూటర్‌గా పని చేస్తోంది, తక్షణం ఫలితాలనిస్తుంది. కానీ ఆ సాధనం లేకుండా సొంతంగా మెదడుతో ఆలోచించి పనిచేసే సామర్థ్యాన్ని పెంచడం లేదని అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ స్పష్టం చేసింది.

' అత్యంత ఆందోళన కలిగించే అంశం తప్పుడు సమాచారం. స్కామ్, సామాజిక అంశాల విషయంలో పక్షపాత ధోరణితో, అర్ధవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా కూర్చిన సమాచారాన్ని నూరుశాతం నిజమని నమ్మే ప్రమాదం లేకపోలేదు.

' బహిర్గతమైన భయాలు: మూడింట ఒక వంతు మంది పిల్లలు ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు సమాచారం గురించి ఆందోళన చెందుతుండగా, నాలుగింట ఒక వంతు మంది లైంగికంగా అసభ్యకరమైన డీప్‌ఫేక్‌లకు భయపడుతున్నారు.

### వాస్తవాన్ని గుర్తించడం...

ఏఐ రూపొందించిన కంటెంట్‌ను, మనిషి సృష్టించిన కంటెంట్ నుంచి వేరు చేసి చెప్పడంలో పిల్లలు ఇబ్బంది పడతారు. పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఈ తేడాను గుర్తించే కచ్చితత్వం తగ్గుతుందని 'నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్' చెబుతోంది. ' తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అభ్యాసం కొనసాగితే అర్ధవాస్తవాలను, పక్షపాత ధోరణి సమాచారాన్ని వడపోసి పిల్లలను కచ్చితమైన సమాచారం వైపు నడిపించడం జరుగుతుంది. ఏఐ విషయంలో అలాంటి భద్రత లేకపోవడం ఆలోచించాల్సిన అంశం అని విద్యావేత్తల సూచన.

# మామిడి పండు చూడ మేలిమై యుండును.. పొట్ట విప్పి చూడ..

### అంతర్జాతీయ ప్రీమియం ఎగుమతి మార్కెట్లలో మన మామిడికి తిరస్కరణ..
### పైకి నిగనిగ.. లోపల పురుగులు..
### రసాయనాల వాడకంతో తగ్గుతున్న నాణ్యత..
### సాగు పద్ధతి మార్చాలంటున్న నిపుణులు



(స్పెషల్ డెస్క్) : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న చందంగా ఉంది మన మామిడి సంగతి. ప్రపంచంలోనే రుచికరమైన మామిడి పండ్లను భారత్ ఉత్పత్తి చేస్తోంది. అయినప్పటికీ, అంతర్జాతీయ ప్రీమియం ఎగుమతి మార్కెట్లలో మన మామిడి తీవ్ర ఆంక్షలు, తిరస్కరణలను ఎదుర్కొంటోంది. విదేశీ వినియోగదారులు మంచి ధర చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా, నాణ్యత లోపాల వల్ల భారతీయ రైతులు, ఎగుమతిదారులు ఏటా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సంక్షోభానికి బహుళ కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

### కాంట్రాక్టు సాగుతో కష్టాలు

దేశంలో సుమారు వెయ్యి మామిడి రకాలున్నప్పటికీ, మార్కెట్లో గిరాకీ కలిగినవి 24 ప్రధాన రకాలు మాత్రమే. వీటిల్లో మన తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా సాగయ్యే బంగినపల్లి, చిన్నరసం, పెద్దరసం అగ్రస్థానంలో నిలిచాయి. మామిడి తోటల యజమానుల్లో అత్యధికులు నగరాల్లో నివసిస్తూ తోటలను కాలానికి కాంట్రాక్టర్లకు లీజుకిస్తున్నారు. కేవలం మూడు నెలల సీజన్ లో వచ్చే తాత్కాలిక లాభాలపై తప్ప, తోట దీర్ఘకాలిక ఆరోగ్యంపై కాంట్రాక్టర్లకు శ్రద్ధ ఉండదు. తక్కువ సమయంలో పంటను కాపాడుకోవటానికి విచక్షణారహితంగా సింథటిక్ ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్లు వాడుతున్నారు. నాసిరకం పురుగు మందులను అవసరానికి మించి పిచికారీ చేస్తున్నారు. ఫలితంగా పురుగు మందులను తట్టుకునే శక్తిని చెట్లు పెంచుకుంటున్నాయి. వీటివల్ల కాయ పైకి నిగనిగలాడేలా కనిపించినా, నాణ్యత ఉండటం లేదు. కాయల్లో పండు ఈగ వంటి పురుగులతో పాటు ప్రమాదకర రసాయనాల అవశేషాలు నిండిపోతున్నాయి.

### ఆంక్షలు.. తిరస్కరణలు

పండ్లలో పురుగుల బెడద, అధిక రసాయన అవశేషాల కారణంగా విదేశీ తనిఖీ సంస్థలు భారతీయ మామిడి కన్‌సైన్‌మెంట్లను వెనక్కి పంపుతున్నాయి. వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ కేంద్రాల్లో పరిశుభ్రతా ప్రమాణాలు లోపించటంతో జపాన్ దిగుమతులను నిలిపివేయగా, అధిక పురుగుమందుల అవశేషాలున్నాయనే ఆరోపణలతో నేపాల్ ఇటీవల సరిహద్దుల్లో కఠిన నిబంధనలు తెచ్చింది. గతంలో యూరోపియన్ యూనియన్ కూడా భారతీయ మామిడిపై నిషేధం విధించింది. అమెరికాకు ఎగుమతి చేయడానికి నిర్దేశించిన నాన్--టారిఫ్ ఆంక్షలు దాటటం సాధారణ రైతులు, ఎగుమతిదారులకు పెనుభారంగా మారింది. ప్రస్తుతం మన ఎగుమతుల్లో మూడోవంతు కేవలం గల్ఫ్ దేశాలకే పరిమితమవుతోంది.

### సాగు పద్ధతి మార్చాలి..

మామిడి రైతులు రసాయన రహిత ఆధునిక సాగు పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి. నిరంతర వ్యక్తిగత పర్యవేక్షణ అత్యవసరం. బాధ్యతారహితంగా తోటలను నిర్వహించే కాంట్రాక్టర్ల చేతులకు తోటలను వదిలేయకుండా శాస్త్రీయ పద్ధతుల్లో క్రిమిసంహారకాల వాడకం తగ్గించి, ఫైటోశానిటరీ ప్రమాణాలు పాటిస్తేనే ప్రపంచ మార్కెట్లో భారతీయ మామిడికి అసలైన గిట్టుబాటు ధర లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

### మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరించాలి

భూయజమానుల నిర్లక్ష్యం, నాణ్యత లేని రసాయన వ్యవసాయం మన మామిడి ఎగుమతులను దెబ్బ తీస్తున్నాయి. బంగినపల్లికి మంచి నిల్వ సామర్థ్యం ఉన్నా ఏపీ, తెలంగాణల్లో ఇర్రేడియేషన్, ప్యాక్‌హౌస్ వసతులు లేవు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పదేళ్లకు పైగా మామిడి సాగు చేస్తూ, విదేశాలకు ఎగుమతి చేస్తున్నాను. అమెరికాలో, గల్ఫ్ దేశాల్లో డోర్ డెలివరీ చేస్తున్నాం. ఈ ఏడాది యూరప్‌కూ విస్తరిస్తున్నాం. మామిడి ఎగుమతి సీజన్ కేవలం 45--60 రోజులే. పేపర్‌వర్క్, ఎయిర్ ఫ్లైట్‌పై జీఎస్టీ పెనుభారంగా మారాయి. ప్రభు త్వం రసాయనాలకు సబ్సిడీలు ఆపి, సహజ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. ఎగుమతులు పెంచేందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించటంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# మిషన్ వాక్ సేవలకు రాకేష్ రెడ్డి అభినందన

ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితో డాక్టర్ బాదావత్ రవి భేటీ



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 11, లోకల్ గైడ్ న్యూస్ :** ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాదావత్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఆయన రాకేష్ రెడ్డికి వివరించారు. ముఖ్యంగా వికలాంగులు, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులు, పక్షవాతం సమస్యతో బాధపడుతున్న వారికి అందిస్తున్న ఫిజియోథెరపీ, పునరావాస సేవల గురించి వివరించారు. అలాగే మారుమూల గ్రామాల్లో బాధితులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ నిర్వహిస్తున్న గ్రామ సేవా యాత్ర, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. మిషన్ వాక్ ఫౌండేషన్ ద్వారా పేదలు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అందిస్తున్న సేవలను ఏనుగుల రాకేష్ రెడ్డి అభినందించారు. డాక్టర్ బాదావత్ రవి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని రాకేష్ రెడ్డి తెలిపారు.

# 26వ రోజుకు చేరిన పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ ఉద్యమం

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉమ్మడి. వరంగల్ జిల్లా.లో



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్11 (లోకల్ గైడ్ న్యూస్) :** జీవో ఎం ఎస్ నెంబర్ 97 పై ఆందోళన కొనసాగిస్తు --లంచ్ అవర్‌లో మోకాళ్లపై నిలబడి ఫ్యాకల్టీ వినూత్న నిరసన తెలిపారు. వరంగల్,తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 97 నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్‌లో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలు 26వ రోజుకు చేరుకున్నాయి. పాలిటెక్నిక్ విద్య యొక్క ప్రత్యేకత, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తు,బోధన, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలను పరిరక్షించాలనే డిమాండ్‌తో ఈ ఆందోళన కొనసాగుతోందని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్‌లోని ఫ్యాకల్టీ సభ్యులు శుక్రవారం రోజున లంచ్ అవర్‌లో వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఫ్యాకల్టీ సభ్యులు మోకాళ్లపై నిలబడి తమ నిరసనను తెలియజేశారు. పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ, విద్యార్థుల భవిష్యత్తు, సిబ్బంది ప్రయోజనాల కోసం తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని ఈ వినూత్న నిరసన ద్వారా కోరారు.పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు ఐక్య స్వరం జీవో ఎం ఎస్ నెంబర్ 97 వల్ల రాష్ట్రంలోని ప్రస్తుత పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ, దాని అకడమిక్ నిర్మాణం, పరిపాలన, సిబ్బంది సేవా అంశాలు, విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలు, అలాగే డిప్లొమా సాంకేతిక విద్య భవిష్యత్తుపై ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అన్ని వర్గాలతో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని పాలిటెక్నిక్ వర్గాలు కోరుతున్నాయి. పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రత్యేక గుర్తింపు, లక్ష్యాలు, విద్యా ప్రమాణాలను కాపాడుతూ, విద్యార్థులు, బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఫ్యాకల్టీ సభ్యులు పేర్కొన్నారు.మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు.ఈ ఉద్యమంలో భాగంగా 26వ రోజు లంచ్ అవర్‌లో మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేయడం ద్వారా ఫ్యాకల్టీ సభ్యులు తమ ఆవేదనను, పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.రోజువారీ విద్యా కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా లంచ్ విరామ సమయంలో శాంతియుతంగా ఈ నిరసన చేపట్టారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ వర్గాల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని, జీవో ఎం ఎస్ నెంబర్ 97 పై సమగ్ర చర్చ నిర్వహించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. 26వ రోజు కూడా కొనసాగుతున్న ఈ నిరసన ద్వారా పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు తమ ఐక్యతను, నిబద్ధతను చాటుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

# గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా వినాయక చవితి ముందస్తు వేడుకలు



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా ప్రసిద్ధ పండుగ అయిన వినాయక చవితి పురస్కరించుకొని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మహబూబాబాద్ లో వినాయక చవితి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మట్టి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చారు. చిన్నారులు స్వయంగా మట్టితో తయారు చేసిన వివిధ ఆకారాలలోని అందమైన పర్యావరణహిత వినాయక విగ్రహాలను ప్రదర్శించారు. విద్యార్థులు బంగాళదుంప, క్యారెట్, బెండకాయ, వంకాయ వంటి వివిధ రకాల కూరగాయలతో వినూత్నంగా వినాయక విగ్రహాలను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా యాపిల్, అరటి, జామ, నారింజ వంటి వివిధ రకాల పండ్లతో పిల్లలు సృజనాత్మకంగా గణపతి రూపాలను రూపొందించి తమ కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ మరియు మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ… “వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. చాలా చోట్ల రసాయనాలతో కూడిన విగ్రహాలను వాడుతున్నారు, వాటిని నివారించి మట్టి గణపతిని మాత్రమే పూజించాలి. అప్పుడే ప్రకృతిని కాపాడగలం” అని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ నరసింహారావు వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా రమావత్ దినేష్ నాయక్



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా రమావత్ దినేష్ నాయక్ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జారీ చేసిన నియామక పత్రాన్ని ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి రమావత్ దినేష్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమావత్ దినేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ఫోరం తరపున నిరంతరం పోరాడుతానన్నారు.నల్లగొండ జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులను సమన్వయం చేసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డికి రమావత్ దినేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .






**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, ఎన్ బి డబ్ల్యు పెండింగ్ కేసుల పరిష్కారం, ఆస్తి నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై తక్షణ స్పందన తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు లేకుండా దర్యాప్తులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసును నిర్దేశిత కాలవ్యవధిలో సమగ్రంగా దర్యాప్తు చేసి, అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి నాణ్యమైన చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు.ఎన్ బి డబ్ల్యు పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి, పరారీలో ఉన్న నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత కేసుల్లో నిందితుల కదలికలను పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత బ్యాంకులు, సైబర్ క్రైమ్ విభాగాలతో సమన్వయం చేసుకుని మోసపోయిన నగదును వీలైనంత త్వరగా ఫ్రీజ్ చేయించాలని ఆదేశించారు.బాధితుల నగదు ఫ్రీజ్ అయిన అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, బాధితులకు నగదు తిరిగి అందేలా పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల్లో ప్రతి నిమిషం కీలకమని, బాధితుల ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ స్పష్టం చేశారు. దొంగతనాలు, దోపిడీలు, చోరీలు తదితర ఆస్తి నేరాల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని పూర్తిస్థాయిలో రికవరీ చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాత నేరస్థులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే నేరం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వాటి విక్రయాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యలను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా చట్టపరమైన పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. పోలీసుల పనితీరుపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. సమావేశంలో పెండింగ్ కేసులు, ఎన్ బి డబ్ల్యు కేసులు, గ్రేవ్ కేసులు, కోర్టు కేసులు, సైబర్ నేరాలు, మహిళలు , చిన్నారులపై నేరాలు, ఆస్తి నేరాలు, ఎన్డిపిఎస్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, నేరస్థులపై నిఘా, బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ తదితర అంశాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం.. ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ

**కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక పర్యవేక్షణ తో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం**

**మంత్రుల ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాల విస్తరణ.. ప్రజలకు మరింత చేరువైన నాణ్యమైన వైద్యం**

**త్వరలో ఎంఆర్ఐ సేవలు.. ఇప్పటికే అందుబాటులోకి మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు**

**రోగిని కదిలించాల్సిన అవసరం లేకుండా పడక వద్దే ఎక్స్‌రే**

**కలర్ డాప్లర్, కాంట్రాస్ట్ సీటీ, హెచ్ఆర్ సీటీతో అధునాతన నిర్ధారణ సేవలు**

**మాతా శిశు సంరక్షణ కేంద్రంలో 16,961 స్కాన్లు.. 546 టిఫ్ఫా స్కాన్లతో గర్భిణులకు ప్రత్యేక భరోసా**

**రేడియాలజీ సేవలకు నిపుణుల బలం.. ఖాళీల భర్తీకి చర్యలు**




**ఖమ్మం, సెప్టెంబర్ 11: లోకల్ గైడ్:** ప్రభుత్వ ఆసుపత్రి అంటే సాధారణ వైద్యం మాత్రమే అనే భావనను మార్చేలా ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సేవలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఆధునిక వైద్య పరీక్షలు, అధునాతన స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర రోగులకు పడక వద్దే పరీక్షలు వంటి అనేక సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతోంది. ఖరీదైన పరీక్షల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అనేక ఆధునిక సేవలు అందుతున్నాయి. జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆసుపత్రిలోని అవసరాలను గుర్తించడం, వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకు రావడం, వాటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, వైద్య నిపుణుల కొరతను అధిగమించడం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల విస్తరణకు రాష్ట్ర మంత్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల బలోపేతానికి మరింత ఊతం లభిస్తోంది.

మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి:

ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి కొత్తగా 3 పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అవసరమైన రోగులకు వేగంగా అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితిని బట్టి పరీక్షలు నిర్వహించేందుకు ఈ పోర్టబుల్ యంత్రాలు ఎంతోఉపయోగపడుతున్

త్వరలో ఎంఆర్ఐ.. కలెక్టర్ చొరవతో సివిల్ పనులు వేగవంతం:

ఖమ్మం సర్వజనాసుపత్రిలో త్వరలో ఎంఆర్ఐ యంత్రం అందుబాటులోకి రానుంది. ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక చొరవతో వేగంగా పూర్తి చేస్తున్నారు. ఎంఆర్ఐ యంత్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యంత్రం ఏర్పాటు చేసిన తర్వాత అది నిరంతరాయంగా ప్రజలకు సేవలందించేలా అవసరమైన మౌళిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేస్తున

పడక వద్దే ఎక్స్‌రే.. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి ఉపశమనం:

సర్వజనాసుపత్రిలో పోర్టబుల్ ఎక్స్‌రే, స్థిర ఎక్స్‌రే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ, ఐపీ రోగులకు అవసరాన్ని బట్టి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం అందుబాటులో ఉండటం వల్ల కదలలేని రోగులను పడక నుంచి ఎక్స్‌రే విభాగానికి తీసుకెళ్లాల్సిన అవసరం తగ్గింది. రోగిని పడకపైనే ఉంచి అవసరమైన సమయంలో అక్కడికక్కడే ఎక్స్‌రే తీసే సదుపాయం ఏర్పడింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, అత్యవసర చికిత్స పొందుతున్నవారు, కదలడానికి ఇబ్బంది ఉన్న రోగులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారింది. రోగిని తరలించే సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంతో పాటు వైద్యులకు త్వరగా పరీక్షా ఫలితాలు అందే అవకాశం ఏర్పడింది. అదనంగా ఓపీ, ఐపీ సేవలకు ఎక్స్‌రే యంత్రాలను వినియోగిస్తున్నారు. టీ-హబ్‌లో అదనపు ఎక్స్‌రే యంత్రంతో పాటు మామోగ్రఫీ, స్కానింగ్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

జనవరి--ఆగస్టులో 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు:

ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో అల్ట్రాసౌండ్ సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు నిర్వహించారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, అత్యవసర తదితర విభాగాలకు వచ్చే రోగులకు అవసరాన్ని బట్టి అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జూలైలో 1,977, ఆగస్టులో 1,943 స్కాన్లు నిర్వహించడం ద్వారా సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్న విషయం స్పష్టమవుతోంది.

మాతా శిశు సంరక్షణలో 16,961 స్కాన్లు:

గర్భిణీలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు ఖమ్మం మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 16,961 స్కాన్లు నిర్వహించారు. వీటిలో 8,945 ఓబీజీ స్కాన్లు , 5,417 ఉదర భాగం స్కాన్లు , 546 టిఫ్ఫా స్కాన్లు, 2,053 చిన్నారుల స్కాన్లు ఉన్నాయి

గర్భంలోని శిశువు ఆరోగ్యం ముందుగానే తెలుసుకునే అవకాశం:

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీల కోసం ప్రత్యేకంగా టిఫ్ఫా స్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. గర్భధారణలో సాధారణంగా ఐదు నుంచి ఆరో నెల మధ్య నిర్వహించే ఈ పరీక్ష ద్వారా గర్భంలోని శిశువు అవయవాల నిర్మాణం, అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితిని ముందుగానే పరిశీలించే అవకాశం ఉంటుంది. పిండంలో అవయవ లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే ముందుగానే వైద్య ప్రణాళిక రూపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో సాధారణంగా సుమారు రూ. 6 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చయ్యే ఈ తరహా సేవను ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉచితంగా అందించడం గర్భిణీలకు ఎంతో ప్రయోజనకరం. టిఫ్ఫా స్కాన్ల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఫిబ్రవరిలో 19 గా ఉన్న స్కాన్లు , ఆగస్టులో 136కు చేరాయి. జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 546 టిఫ్ఫా స్కాన్లు నిర్వహించారు.

కలర్ డాప్లర్‌తో రక్తనాళాల సమస్యలకు ముందస్తు గుర్తింపు:

సర్వజనాసుపత్రిలో కలర్ డాప్లర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. రక్త నాళాల్లో రక్తప్రసరణను పరిశీలించడం, రక్త నాళాల్లో ఏర్పడే అడ్డంకులను గుర్తించడం వంటి వాటికి ఈ పరీక్ష ఉపయోగపడు తుంది. రక్తనాళాల్లో కొవ్వు నిల్వలు లేదా ఇతర కారణాలతో ఏర్పడే అడ్డంకులను గుర్తించేందుకు కలర్ డాప్లర్ సహాయపడు తుంది. డీప్ వీన్ థ్రాంబోసిస్, సిరలకు సంబంధించిన సమస్యలు, ధమనుల్లో రక్తం గడ్డకట్టడం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. సకాలంలో వ్యాధిని గుర్తించి అవసరమైన వైద్య చికిత్స లేదా శస్త్రచికిత్స అందించడం ద్వారా చేతులు, కాళ్లకు కలిగే నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో ఒక్కో పరీక్షకు సుమారు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు ఖర్చయ్యే సేవను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.

కాంట్రాస్ట్ సీటీ.. హెచ్ఆర్ సీటీ సేవలు:

సర్వజనాసుపత్రిలో కాంట్రాస్ట్ సీటీ స్కాన్ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారు. పగలు, రాత్రి మూడు షిఫ్టుల్లో సేవలు కొనసాగిస్తూ అవసరమైన రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కణతులు, వివిధ అవయవాల స్థితిగతులు, ప్రమాదాల్లో గాయాల తీవ్రత వంటి అంశాలను తెలుసుకోవడంలో సీటీ స్కాన్ కీలకంగా ఉంటుంది. హెచ్ఆర్ సీటీ స్కాన్ ద్వారా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను స్పష్టంగా గుర్తించే అవకాశం ఉంటుంది. మెదడు సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మెదడు కణుతులు, ప్రమాదాల్లో గాయాలు తదితర సమస్యలను గుర్తించడంలో కూడా సీటీ స్కాన్ సేవలు ఉపయోగపడు తున్నాయి. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అందుబాటులో ఉండటం వల్ల రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతోంది. రేడియాలజీ సేవలకు నిపుణుల బలం:గతంలో రేడియాలజిస్టుల కొరత కారణంగా రేడియాలజీ సేవల నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవ తీసుకుని రేడియాలజీ సేవలను బలోపేతం చేసే చర్యలు చేపట్టారు. ఇటీవల డాక్టర్ సురేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. దీంతో రేడియాలజీ విభాగానికి మరింత నిపుణుల బలం చేకూరింది. అదే విధంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా, పరిధిలోని వైద్య నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణను సర్వజనాసుపత్రికి కేటాయించేలా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫలితంగా రేడియాలజీ సేవలు మరింత పటిష్టమై ప్రజలకు నాణ్యమైన నిర్ధారణ సేవలు అందించే అవకాశం ఏర్పడింది. వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి చర్యలు: ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన మానవ వనరులపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు చేపట్టారు. వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన వైద్య నిపుణుల సేవలు కూడా అందుబాటులోకి రావడం ద్వారా ఆసుపత్రి వైద్య సామర్థ్యం మరింత పెరుగుతోంది. పరికరం రావడమే కాదు.. నిరంతర సేవలు అందించడమే లక్ష్యం: కొత్త వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం ఒక దశ మాత్రమే. వాటిని ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా చేయడం మరింత ముఖ్యమైన అంశం. ఈ దిశగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.యంత్రాల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులు, విద్యుత్ సదుపాయాలు, వైద్య నిపుణుల అందుబాటు, సిబ్బంది ఖాళీల భర్తీ వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందుబాటు లో ఉండటమే కాకుండా వాటి ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందే పరిస్థితి ఏర్పడుతున్నది. పేదలకు ఆర్థిక భారం తగ్గిస్తూ.. నాణ్యమైన వైద్యం: అత్యాధునిక పరీక్షలు అందుబాటులోకి రావడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఆర్థిక భరోసా లభిస్తోంది. అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ, మామోగ్రఫీ, టిఫ్ఫా వంటి అనేక సేవలు అందుబాటులో ఉండటంతో ఖరీదైన ప్రైవేటు పరీక్షా కేంద్రాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతోంది. గర్భిణీల నుంచి చిన్నారుల వరకు, సాధారణ రోగుల నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వరకు వివిధ వర్గాలకు అవసరమైన వైద్య సేవలను ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందించే దిశగా ఆసుపత్రి ముందుకు సాగుతోంది.. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ప్రభుత్వ సేవలను వినియోగించుకోండి: ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అయ్యే వరకు వేచి చూడకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించు కోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. వైద్యుల సూచన మేరకు అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ, మామోగ్రఫీ వంటి పరీక్షలను వినియోగించుకోవాలి.గర్భిణీలు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందుబాటులో ఉన్న ఓబీజీ, టిఫ్ఫా, ఇతర స్కానింగ్ సేవలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి. శిశువు ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని అవసరమైన వైద్య ప్రణాళిక రూపొందించు కోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోవచ్చు.

ప్రభుత్వ ఆసుపత్రి.. ప్రజల ఆరోగ్యానికి భరోసా:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సదుపాయాలు విస్తరిస్తున్నాయి. కొత్త పరికరాలు, అధునాతన పరీక్షలు, నిపుణుల సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర సేవలు ఇలా ప్రతి విభాగంలోనూ సామర్థ్యాన్ని పెంచే చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రి మీ ఆరోగ్యానికి అందుబాటులో ఉంది.. ఆధునిక వైద్య సేవలు మీ కోసం అందుతున్నాయి.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499